



# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 181 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 24 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## సోషల్ మీడియాపై అసెంబ్లీలో చర్చ

### - ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలిస్తున్నాం

### - 20 నెలల్లో 1384 కేసులు నమోదు : హోం మంత్రి



**అమరావతి, (రాజధాని వార్తలు):** సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల నియంత్రణపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు హోంమంత్రి అనిత సమాధానం ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల కట్టడికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు ఉపసంఘం రెండుసార్లు సమావేశమై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న చర్యలను సమీక్షించినట్లు చెప్పారు. మన రాష్ట్రంలో ఎలాంటి చర్యలు తీసుకుంటే సమర్థవంతంగా ఉంటాయన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. విద్వేషపూరిత, అసభ్య పోస్టుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సోషల్ మీడియా పోస్టులపై 1,384 కేసులు నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో 1,067 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. తప్పుడు ప్రచారాల కట్టడికి కొత్త చట్టం తీసుకు రావడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు సోషల్ మీడియా వినియోగించకుండా చట్టం తీసుకు రావాలనే ఆలోచనలో ఉన్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు.

## కల్తీ పాల మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం

### - శాసనసభలో ప్రటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు - నివేదిక రాగానే బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ముఖ్యమంత్రి



**అమరావతి, (రాజధాని వార్తలు):**రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో కల్తీ పాల వినియోగంతో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ ఘటనపై శాసన సభలో మాట్లాడిన సీఎం...బాధిత కుటుంబాలకు పరిహారాన్ని ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

**కల్తీపాల ఘటన చాలా బాధాకరం**

శాసన సభలో రాజమహేంద్రవరం ఘటనపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'రాజమహేంద్రవరం ఘటనలోని బాధితులు వాంతులు, కడుపునొప్పి, డయాలసిస్ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్లీనికల్ పరీక్షల్లో రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. కోరుకొండ మండలం, నరసాపురం గ్రామంలో వరలక్ష్మీ మిల్క్ డెయిరీ 106 కుటుంబాలకు రోజూ పాల సరఫరా చేస్తోంది. ఈ డెయిరీ నుంచి వచ్చిన పాలను తాగి అనారోగ్యం పాలయ్యారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇద్దరు వెంటిలేటర్‌పై ఉన్నారు. మరో 8 మంది చికిత్స పొందుతున్నారు. మృతుల్లో ముగ్గురు 70 ఏళ్లకు పైబడిన వారు, ఒకరు 58 ఏళ్ల వయసు వారు ఉన్నారు. బాధితుల నుంచి నమూనాలను తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం ల్యాబ్స్‌కు పరీక్షల కోసం పంపించాం. డెయిరీ నిర్వాహకుడు అద్దాల గణేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. కాసులకు కక్కుర్తి పడి ఈ కల్తీ వ్యవహారానికి పాల్పడితే సీరియస్‌గా తీసుకుంటాం. విచారణ అనంతరం దోషులపై చర్యలు తీసకుంటాం. రాష్ట్రంలో ఎవరైనా కల్తీకి పాల్పడినా, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా ప్రభుత్వం ఉదాసీనంగా ఉండదు...అత్యంత కఠినంగా వ్యవహరిస్తాం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**అసెంబ్లీలోని ఛాంబర్‌లో సమీక్ష**

రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో పాల వినియోగంతో స్థానికులు అస్వస్థతకు గురవడం, పలువురు మరణించారన్న ఘటన తెలియగానే ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షించి ఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యసాయంపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని, మిగిలిన వారందరి నుంచి కూడా నమూనాలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజమహేంద్రవరం వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై మరోసారి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, అధికారులతో మధ్యాహ్నం సీఎం చంద్రబాబు సమీక్షించారు.

## తెలంగాణ పోలీసు జట్టు ఘన విజయం

### - ఎన్ఎస్‌జీపై 124 పరుగుల తేడాతో గెలుపు











**అమరావతి, (రాజధాని వార్తలు):** 2026 అఖిల భారత పోలీసు సౌత్ జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మూడవ రోజున మూలపాడు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మైదానంలో జరిగన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో తెలంగాణ పోలీసు జట్టు ఎన్ఎస్‌జిపై 124 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన తెలంగాణ పోలీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 259/2 భారీ స్కోర్ సాదించింది. తెలంగాణ పోలీసు జట్టులోని లోకనాథ్ నాయక్ 58 బంతుల్లో 119 పరుగులు చేసి అద్భుత శతకం సాధించాడు. ప్రత్యర్థి బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడి బౌండరీలు, సిక్సర్ల వర్షం కురిపించి జట్టుకు భారీ స్కోరు సాధించడంలో తోడ్పాటు అందించాడు. ఆయన ప్రదర్శన మ్యాచ్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చేదనలో ఎన్ఎస్‌జీ జట్టు లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమై 18.3 ఓవర్లలో 135 పరుగులకే ఆలౌట్ అయింది. తెలంగాణ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టుపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. అత్యుత్తమ బ్యాటింగ్ ప్రతిభ కనబరచిన లోకనాథ్ నాయక్‌కు "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డు ప్రదానం చేయబడింది. ఈ మ్యాచ్‌లో తెలంగాణ రాష్ట్ర హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సి.వి. ఆనంద్, ఐపీఎస్ బ్యాటింగ్‌లో రాణించి 40 పరుగులు సాధించి ప్రత్యర్థి జట్టు ముందు భారీ లక్ష్యాన్ని ఉంచడంలో తనదైన పాత్ర పోషించారు. కళాత్మకమైన స్ట్రెయిట్ డ్రైవులు, హుక్ మరియు పుల్ షాట్లతో అలరించారు. అనంతరం జరిగిన పోస్ట్ మ్యాచ్ ప్రెజెంటేషన్ కార్యక్రమానికి హాజరై విజేతలను సి.వి.ఆనంద్ అభినందించారు.

**ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుపై పుదుచ్చేరి పోలీసు జట్టు ఘన విజయం**

ఉత్కంఠభరితంగా సాగిన మరో మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 217/6 పరుగులు చేసింది. ఆంధ్రప్రదేశ్ పోలీస్ తరఫున రాహుల్ 62 బంతుల్లో అద్భుతంగా 141 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించాడు. ఆయన ఇన్నింగ్స్ మ్యాచ్‌లో విశేష ఆకర్షణగా నిలిచింది. అయితే పుదుచ్చేరి పోలీస్ జట్టు లక్ష్యాన్ని 18.4 ఓవర్లలో 221/6 పరుగులతో లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించి 4 వికెట్ల తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది.

జట్టులోని ప్రభు 56 బంతుల్లో 121 పరుగులు చేసి పుదుచ్చేరి జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఇరు జట్లలోని "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" లకు తెలంగాణ రాష్ట్ర హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సీవీ ఆనంద్, ఐపీఎస్, డీఐజీ అన్బురాజన్, ఐపీఎస్ (స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ - ఆంధ్రప్రదేశ్) మెమోంటోలు అందచేశారు.

## మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

**అమరావతి, (రాజధాని వార్తలు):** మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష. హాజరైన మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ కృష్ణ తేజ. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల నిధులను పంచాయతీలకు ఏవిధంగా ఖర్చు చేయాలనే అంశంపై చర్చ. వివిధ రకాల అనుమతుల కోసం యూడీఏల పరిధిలోని గ్రామాల్లో ఫీజులు వసూలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం. ఆయా గ్రామాల నుంచి వసూలయ్యే నిధులను పంచాయతీలకు ఎంతమేర చెల్లించాలనే దానిపై చర్చ. పంచాయతీలకు చెల్లించాల్సిన ఫీజులను త్వరగా నిర్ధారించాలని నిర్ణయం. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఆయా నిధులను గ్రామాలకు చెల్లించేలా నిర్ణయం. ఉపముఖ్యమంత్రి పవన్




కళ్యాణ్‌తో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకోనున్న ప్రభుత్వం.

## వచ్చే ఏడాది విజయనగరం పాలిటెక్నిక్ భవన నిర్మాణాలు చేపడతాం!

### - వర్టికల్ - హారిజంటల్ విధానంలో క్లస్టర్ బేస్డ్ అభివృద్ధికి ప్రాధాన్యత

### - శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

**అమరావతి, (రాజధాని వార్తలు):** వచ్చే ఏడాది సాస్కీ పథకం కింద విజయనగరం పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాలు, అదనపు భవనాల నిర్మాణానికి చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ...ఉన్నత విద్యలో ఇంజనీరింగ్ ఎంత కీలకమో పాలిటెక్నిక్, ఐటిఐ, డిగ్రీ విద్య కూడా అంతే కీలకం. ఈరోజు రాష్ట్రానికి పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్నాయి. ఆ పెట్టుబడులకు సాంకేతిక విద్యాసంస్థలను అనుసంధానం చేయాల్సి ఉంది. ఉత్తరాంధ్రకు డేటా సిటీ, ఫార్మా సిటీ, స్టీల్ సిటీ, మెడికల్ డివైసెస్ సిటీలు వస్తున్నందుకు, ఇందుకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఈ సమయంలో వర్టికల్ - హారిజంటల్ ఇంటిగ్రేషన్ చాలా అవసరం. క్లస్టర్ బేస్డ్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక ప్రాంతంలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు సంబంధించి అనుబంధ యూనిట్లన్నీ అదే ప్రాంతంలో వచ్చే విధంగా చర్యలు (వర్టికల్) తీసుకుంటున్నాం. హారిజంటల్ విధానంలో ఆయా పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేసేందుకు కోర్సులు రూపొందించి, అవసరమైన మౌలిక సదుపాయాలు, మార్కెట్ లింకేజి కల్పించడానికి చర్యలు చేపడుతున్నాం. విజయనగరంలోని ఎంఆర్ విజిఆర్ పాలిటెక్నిక్ కళాశాల 1982లో స్థాపించారు. ఆనంద గజపతిరాజు భూమితోపాటు ఆ కళాశాలకు భవనాలు నిర్మించి ఇచ్చారు. ఆ తర్వాత టిడిపి హయాంలోనే 20 వేల చదరపు అడుగుల భవనాలను అశోక్ గజపతిరాజు నేతృత్వంలో నిర్మించడం జరిగింది. 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 18 పాలి టెక్నిక్ భవనాలను మంజూరు చేశారు. 2019లో ప్రభుత్వం మారాక ఆ పనులన్నీ నిలిపివేశారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పనులన్నింటినీ మళ్లీ సమీక్షిస్తున్నామని తెలిపారు. విజయనగరంలో అనందగజపతిరాజు పాలిటెక్నిక్ కళాశాల 1982లో ప్రారంభమైంది. ఈ కళాశాల కోసం మా తాతగారు మాన్సాస్ ఛైర్మన్‌గా 15 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారు. ఇప్పుడు ఆ భవనాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటికి




మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం రూ.1.10 కోట్లతో ప్రతిపాదనలు కూడా సిద్ధంగా ఉన్నాయి. అదేవిధంగా కొత్త భవనాల నిర్మాణం కోసం గతంలో 2014-19 నడుమ చంద్రబాబు సిఎంగా ఉండగా రూ.8 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు, ఇప్పుడు ఆ ఎస్టిమేషన్ రూ.10కోట్లకు పెరిగింది. ప్రతిపాదనలు ఆమోదించి విజయనగరం పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం చేట్టాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రీఆర్గనైజేషన్ యాక్ట్ మేరకు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకొని ఉత్తరాంధ్రలో వెనుకబడి ఉన్న మా జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. సిఎస్ఆర్ ఫండ్స్‌ను కూడా అనుసంధానించి విజయనగరం పాలిటెక్నిక్ భవనాల నిర్మాణం పూర్తి చేయాల్సిందిగా అదితి గజపతిపరాజు కోరారు. భారతదేశంలో తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ జిఎంఆర్ - మాన్సాస్ ఆధ్వర్యాన విజయనగరం జిల్లాలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. మాన్సాస్ తరపున నా తండ్రి అశోక్ గజపతిరాజు ఏవియేషన్ ఎడ్యుసిటీకి అవసరమైన భూమి ఇవ్వగా, మంత్రి లోకేష్ ఇందుకు చొరవ చూపినందుకు ధన్యవాదాలు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాటు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్ల ఎంత చేసినా ఇంకా సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని తెలిపారు.

# ఇ - శ్రమ్ పోర్టల్‌లో 88.16 లక్షల కార్మికులు

**- ఏపీ భవన నిర్మాణ సంక్షేమ మండలిలో 18.24 లక్షల మంది - అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**అమరావతి, (రాజధాని వార్తలు):** అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. అసంఘటిత కార్మిక రంగానికి సంబంధించి ఎమ్మెల్యే డా.వాల్మీకి పార్ధ సారథి అడిగిన ప్రశ్నకు మంత్రి సుభాష్ సోమవారం అసెంబ్లీలో సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇ - శ్రమ్ పోర్టల్‌లో మొత్తం 88,16,453 మంది అసంఘటిత కార్మికులు తమ సమాచారాన్ని నమోదు చేసుకున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి పోర్టల్‌లో 18,24,221 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల నమోదును వేగవంతం చేస్తున్నామన్నారు. కార్మికుల ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అసంఘటిత కార్మికులకు ఉచిత వైద్య సేవలతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని కార్మిక శాఖ మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. ప్రసూతి సహాయం కోసం రూ.20,000., వివాహ కానుక కింద రూ.40,000., సాధారణ మరణం సంభవిస్తే రూ.60,000., సహాయం చేయడంతో పాటు అంత్యక్రియల ఖర్చులకు తక్షణమే రూ.20,000., ఆర్థిక సహాయం చేస్తున్నామని మంత్రి వివరించారు. అదేవిధంగా 1వ తరగతి నుంచి 12వ తరగతి చదివే నిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ పథకం కూడా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. భవన, ఇతర నిర్మాణ కార్మికుల నైపుణ్యాలను పెంపొందించి వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కార్మిక సంక్షేమ మండలి ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని మంత్రి సుభాష్ వెల్లడించారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు భవనాలతో సంబంధం లేకుండా భవన నిర్మాణ కార్మికులు వివిధ పనుల్లో నిమగ్నమై ఉండటంతో పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరిస్తున్నామని చెప్పారు. అసంఘటిత కార్మికుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సుభాష్ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

# శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవాలని వైసిపి చూడడం మహా పాపం

**- రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్య ప్రసాద్**



**అమరావతి, (రాజధాని వార్తలు):** శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవాలని వైసిపి చూడడం మహా పాపం. చరిత్రలో ఏనాడు లేని విధంగా శాసనమండలిలో శ్రీవారి చిత్రపటాలను ప్రదర్శించారు. శ్రీవారి పేరుతో రాజకీయ లాభం పొందాలనుకునే వారిని ఆ దేవుడి భక్తులు ఎప్పటికీ క్షమించరు. శ్రీవారి భక్తుల మనోభావాలను వైసీపీ నేతలు పదే పదే దెబ్బతీస్తున్నారు. వైసీపీ నేతలు ప్రజలు నేరుగా ఎన్నుకున్న శాసనసభ సమావేశాలకు మాత్రం రారు. అదే వారు రద్దు చేయాలనుకున్న శాసన మండలికి మాత్రం హాజరవుతూ వాటి సమావేశాలను అడ్డుకుంటారు. అటు దేవుడన్నా, ఇటు ఎన్నుకున్న ప్రజలన్నా వైసీపీ నేతలకు లెక్కలేదు. దేవుడితో రాజకీయ ఆటలాడుతున్న వైసీపీ నేతలను ఆ దేవుడే శిక్షిస్తాడు.

# గన్నవరం మటన్ మార్కెట్‌కు శాశ్వత తాగునీటి సౌకర్యం

**- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో సమస్యకు పరిష్కారం**



**గన్నవరం, (రాజధాని వార్తలు):** మటన్ మార్కెట్‌లో ఏళ్ల తరబడి నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్న 19 మంది దుకాణదారులు నీటి సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకు వెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యతని చెబుతూ, వెంటనే అధికారులతో మాట్లాడి మార్కెట్ వరకు పైప్‌లైన్ పనులు పూర్తి చేయించి తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షుడు జాస్తి శ్రీధర్‌ను దుకాణదారులు సన్మానం చేశారు. చిరకాల వాంఛను నెరవేర్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కేవలం వినతి పత్రం ఇచ్చిన కొద్ది రోజుల్లోనే పైప్‌లైన్ పనులు పూర్తి కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా నిర్ణయాలు తీసుకునే యార్లగడ్డ వెంకట్రావు వంటి నాయకులు ఉండటం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఈ సందర్భంగా వ్యాపారులు కొనియాడారు. తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు, జాస్తి శ్రీధర్‌కు మరియు సహకరించిన పంచాయతీ అధికారులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026

**(రాజధాని వార్తలు):** పశ్చిమ గోదావరి జిల్లా స్థాయి “వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026” ను ఈ నెల 28వ తేదీన డి.ఎన్.ఆర్. కళాశాలలో నిర్వహించడానికి కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఎన్నిక చేసినదని కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ తెలియచేసారు. దీనికీ సంబంధించిన గోడ పత్రికను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ జి.సత్యనారాయణ రాజు (బాబు), కళాశాల ఉపాధ్యక్షులు జి.పాండురంగ రాజు, కళాశాల పరిపాలనాధికారి పి.రామకష్ణం రాజు, పశ్చిమ గోదావరి జిల్లా యువజన అధికారి సుంకర రాము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో డి.ఎన్.ఆర్. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎస్.అనిల్ దేవ్, కె.సోమయ్య పాల్గొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నుండి యూత్ పార్లమెంట్-2026 కార్యక్రమములో పాల్గొనవలసిన వారు 18 నుండి 25 సంవత్సరాలు పూర్తి అయిన వారు పాల్గొనవచ్చుని ముందుగా ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా mybharat.gov.in పోర్టల్‌లో తమ పేర్లను నమెదు చేసుకోవాలని, ఈ నెల 28వ తారీఖున డి.ఎన్.ఆర్ కళాశాలలో నిర్వహించు కార్యక్రమములో



రాజ్యాంగం ద్వారా గుర్తింపు పొందిన ఏ భాషలోనైనా “50 YEARS OF EMERGENCY: LESSONS FOR INDIAN DEMOCRACY అనే అంశంపై మూడు నిమిషములు మాట్లాడవలసి ఉంటుంది. పశ్చిమ గోదావరి జిల్లా ద్వారా ఎంపికైన 10 మందిని రాష్ట్ర స్థాయికి పంపుతారు. నమోదు ప్రక్రియలో సహాయం కొరకు 8179179899, 9441388058 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# మైనారిటీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి

**- వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయం - రూ. 6090 కోట్లు బడ్జెట్ కేటాయింపు గర్వకారణం - ఎక్కువసార్లు మైనారిటీ బడ్జెట్ ప్రవేశపెట్టడం గౌరవంగా భావిస్తున్నాను - 2026-2027 బడ్జెట్ చర్చలో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగం - గత ప్రభుత్వంలో నిలిపివేయబడిన పనుల పునరుద్ధరణకు చర్యలు - ఎమ్మెల్యేల వినతులను సీఎం దృష్టికి తీసుకువెళ్లి అదనపు నిధుల మంజూరుకు కృషి**



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని మైనారిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశంలో 2026-2027 బడ్జెట్ పై జరిగిన చర్చలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వం మన బలం- సౌభ్రాతృత్వం, సమానత్వం, వివక్ష లేని సమాజ నిర్మాణమే మనందరి, మన నాయకుడు చంద్రబాబు ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని ఆయన అన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు కేటాయిస్తే, ఇందుకు అదనంగా రూ. 656 కోట్లు జత చేసి, మొత్తం రూ. 6090 కోట్లు భారీ మొత్తంతో 2026-2027 బడ్జెట్లో మైనారిటీలకు కేటాయించడం జరిగిందని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ. 3133 కోట్లు, సంక్షేమ విభాగం ద్వారా రూ. 2957 కోట్లు ఖర్చు చేయనున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద రూ. 1617 కోట్లు, ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం కింద రూ. 300 కోట్లు, ముస్లిం మైనారిటీల స్వయం ఉపాధి ఆర్థిక భరోసా రాయతీ రుణాలకు రూ. 183.90 కోట్లు, క్రైస్తవ మైనారిటీల స్వయం ఉపాధి ఆర్థిక భరోసా కోసం రూ. 21.20 కోట్లు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల వసతి గృహాల నిర్మాణం కోసం రూ. 20 కోట్లు కేటాయించామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికునికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. గతంలో ఉర్దూ అకాడమీకి కేవలం రూ. లక్ష బడ్జెట్ మాత్రమే ఉండేదని, ఉర్దూ అకాడమీకి రూ. 7 కోట్లు కేటాయించామని, దీన్నిబట్టి మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో స్పష్టమవుతున్నదని అన్నారు. ఉర్దూ ఘర్ కం షాదిఖానాల కోసం రూ. 2.85 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అయితే వీటి నిర్మాణాల కోసం బడ్జెట్ పెంచాలని ఎమ్మెల్యేల నుంచి డిమాండ్ వస్తున్న దృష్ట్యా విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్‌లకు రూ. 90 కోట్లు గౌరవ వేతనాలు, క్రైస్తవుల సంక్షేమం కోసం రూ. 115.50కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.

**మైనారిటీల సంక్షేమ ఆద్యులు ఎన్టీఆర్, చంద్రబాబు**

రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం విప్లవాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత స్వర్గీయ ఎన్.టి.రామారావు దేనని, అప్పటినుండి ఇప్పటివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మైనారిటీ సంక్షేమ పథకాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని, భారీగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సభలో వెల్లడించారు. బడ్జెట్ కేటాయింపులపై చాలా ఏళ్ల తర్వాత డిమాండ్ల పైన సభలో చర్చ జరగడం శుభ పరిణామంగా అభివర్ణించారు.

**నిలిపివేయబడిన పనుల పునరుద్ధరణకు చర్యలు**

2018-2019లో తాను మైనారిటీ మంత్రిగా ఉన్న సమయంలో రూ. 600 కోట్ల అంచనాలతో మసీదుల మరమ్మత్తులు, చర్చిల మరమ్మత్తులు, షాదిఖానాల నిర్మాణం కోసం చంద్రబాబు నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ పనులన్నింటినీ పూర్తిగా నిలిపివేయడం జరిగిందన్నారు. రూ. 20 కోట్లతో గుంటూరులో నిర్మించతలపెట్టిన క్రిస్టియన్ భవన్, కడపలో హజ్ హౌస్ నిర్మాణాలను కూడా గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. వీటన్నింటినీ మళ్ళీ పునరుద్ధరించాలని ఎమ్మెల్యేలంతా అడుగుతున్నారని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**ఎక్కువసార్లు మైనారిటీ బడ్జెట్ ప్రవేశపెట్టడం గౌరవంగా భావిస్తున్నా.. మంత్రి ఫరూక్**

రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి అత్యధిక మొత్తంలో బడ్జెట్ కేటాయింపు జరగడం మైనారిటీగా ఎంతో గర్వపడుతున్నానని మంత్రి ఫరూక్ అన్నారు. ముఖ్యంగా ఎక్కువసార్లు మైనారిటీ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందని, ఇది తెలుగుదేశం పార్టీ తనకు ఇచ్చిన గౌరవం, ప్రసాదంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఆ సమయంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు జోక్యం చేసుకుని నీపైన బాధ్యత పెరిగిందనగా.. ముఖ్యమంత్రి ఇచ్చిన బాధ్యత తీరిందని, మన పట్ల ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమ, ఆప్యాయత నిదర్శనమన్నారు. రూ. 2957 కోట్లతో ప్రతిపాదించిన 2026-2027 ఆర్థిక సంవత్సరపు మైనారిటీ బడ్జెట్‌ను ఆమోదించాలని మంత్రిఫరూక్ సభాముఖంగా కోరారు.

# నేతన్నలకు యూనివర్సల్ హెల్త్ పాలసీ

**- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత - మంగళగిరి, పిఠాపురంలో ప్రత్యేక ప్రాజెక్టులు - రూ.10.44 కోట్లతో 10 క్లస్టర్ల ఏర్పాటు - జీఎస్టీ మినహాయింపు పరిశీలన : మంత్రి సవిత**

**అమరావతి, (రాజధాని వార్తలు):** యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (ఎన్.హెచ్.డి)లో భాగంగా మంగళగిరిలో రూ.22.35 కోట్లు, పిఠాపురంలో రూ.12 కోట్లతో చేనేతలకు లబ్ధి కలిగేలా ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టనున్నట్లు వెల్లడించారు. చేనేత వస్త్రాల కొనుగోలుపై జీఎస్టీ మినహాయింపు చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం హయాంలో రూ.120 కోట్ల ఆప్కో నిధులు పక్కదారి పట్టాయని, దీనివల్ల ఆ సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురైందని వెల్లడించారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత పై విధంగా స్పందించారు. రాష్ట్రంలో చేనేత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చేనేత సంక్షేమానికి త్రిఫ్ట్ పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు నగదు పరపతి, ముడి పదార్థాల సరఫరా, ముద్రా వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. త్వరలో నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. చీరాలలో నేతన్నల ఆదాయంతో పాటు చేనేత ఉత్పత్తుల పెంపుదలకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) కింద రూ.4.17 కోట్లు మంజూరయ్యాయన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (ఎన్.హెచ్.డి.పి)లో భాగంగా ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిఠాపురంలో రూ.12 కోట్లు, మంగళగిరిలో రూ.22.35 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. రాష్ట్రంలో చిన్న క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం (ఎస్.సి.డి.పి)లో భాగంగా రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను మంజూరు చేశామన్నారు. సహాయక క్లస్టర్లతో పాటు ఇతర క్లస్టర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**జీఎస్టీ మినహాయింపు**



గత ప్రభుత్వ తీరు వల్ల ఆప్కో నష్టాల్లో కూరుకుపోయిందని మంత్రి సవిత తెలిపారు. ఆప్కో పేరుతో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.120 కోట్లను గత ప్రభుత్వం తీసుకొచ్చి, పక్కదారి పట్టించిందన్నారు. దీనివల్ల ఆప్కో షో రూమ్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ఆప్కోను గాడిలో పెడుతున్నామన్నారు. చేనేత సహకార సంఘాల బకాయిలను చెల్లిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాలపై ఆప్కో,చేనేత సంఘాలకు జీఎస్టీ మినహాయింపు చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామని, కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఆప్కో షో రూమ్‌ల్లో అమ్మకాలు పెరిగాయని మంత్రి వెల్లడించారు.

**నేతన్నలకు యూనివర్సల్ హెల్త్ పాలసీ**

నేతన్నల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేతన్నలకు చేనేత వస్త్రాల తయారీలో స్కిల్ పెంచేలా శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తున్నామన్నారు. చేనేతలకు 2014-19 మధ్య కాలం స్వర్ణయుగమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత మరోసారి చేనేత రంగానికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. చేనేతల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని మంత్రి సవిత తెలిపారు.


# "చవటపాలెం పరువు తీస్తారా"



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సోమిరెడ్డి కలెక్షన్ల కోసం చవటపాలెం పరువు తీయడం అన్యాయం.నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఒక మంచి ఆశయంతో చవటపాలెం తీసుకొచ్చారు. సోమిరెడ్డి ఆదేశాలతో టిడిపి నాయకులు కమీషన్లకు కక్కుర్తి పడి ట్రాక్టర్లు ఆపి దోపిడీకి పాల్పడుతున్నారు. సోమిరెడ్డి వాటాల కోసం చవటపాలెం పరువు తీస్తారా. మాజీ భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడులాంటి ఉద్దండలు ఉన్న చవట పాలెం గ్రామం, సోమిరెడ్డి వాటాల కోసం గ్రామం పరువు తీస్తారా. టిడిపి నాయకులు చేస్తున్న చేష్టాలు వల్ల చవటపాలెం గ్రామం పరువు పోతుంది. మీరు సోమిరెడ్డి అవినీతి, అక్రమాలకు వంత పాడడం వల్ల చవట పాలెంకి ఉన్న గుర్తింపు మసకబారిపోతుంది. సోమిరెడ్డి వాటాల కోసం చవట పాలెంను ఫణంగా పెడతారా. దౌర్జన్యాలు చేసే వ్యక్తులు గ్రామం కోసం పాటుపడే వారు కాదు.. తమ జోబి నింపుకోవడానికి ప్రయత్నం చేస్తారే తప్ప గ్రామం కోసం కాదు... చవటపాలెంలో ఇటీవల జరిగిన దారిదోపిడిని ప్రశ్నిస్తే సోమిరెడ్డి అనుచరులుగా చలామణి అయ్యే బెల్ట్ షాప్ నిర్వాహకులు లాంటి వ్యక్తులతో ఏదేదో మాట్లాడించడం చూస్తుంటే సోమిరెడ్డి కడుపుకి ఏం తింటున్నాడో కానీ అన్నం మాత్రం తినటం లేదని అర్థమవుతుంది.

# పద్య సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో భాగవత సప్తాహము









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** బాలాజీ నగర్ శ్రీ సీతారామాంజనేయ దేవాలయ ప్రాంగణంలో భాగవతము సఖ్యము అనే అంశాన్ని గూర్చి ప్రముఖ రచయిత డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య చక్కగా ఉపన్యసించారు. ప్రారంభంలో సూరం చంద్రశేఖరం అధ్యక్షతన సభ ప్రారంభమైంది. రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల నాయకులు ఏ.జయప్రకాశ్ పద్యసారస్వత పరిషత్ వారి కృషిని కొనియాడారు. చంద్రశేఖరం సంస్థ కార్యక్రమాలను వెల్లడించారు. సంస్థ కార్యదర్శి డాక్టరు చీమకుర్తి వేంకటేశ్వరరావు సభా సంచాలకులుగా వ్యవహరించారు. నేటి సభాపోషకులు నలుబోలు బలరామయ్య నాయుడు భాగవత పురాణాన్ని గూర్చి పద్య ప్రాశస్త్యాన్ని గూర్చి వివరించి ఉపన్యాసకులను సత్కరించారు. దేవాలయ పాలకవర్గ అధ్యక్షులు మస్తానయ్య తమ దేవాలయంలో భాగవత ప్రవచనాలు జరపడం ఎంతో సంతోషకరమని తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పలికారు. వెంకటప్పయ్య భాగవతంలోని వివిధ భక్తులను వివరిస్తూ కృష్ణార్జునుల సఖ్యాన్ని అపూర్వమైనదిగా వివరించారు. అట్లే శ్రీకృష్ణ కుచేలుల అపూర్వ మైత్రిని సోదాహరణంగా వివరించారు. యుతులు జయ ప్రసాద్ సుబ్బారావు లక్ష్మీనారాయణ నాగరాజారావు ఆదిలక్ష్మి పూర్ణచంద్రరావు మొదలైనవారు హాజరయ్యారు. ప్రసాద వినియోగంతో నాటి కార్యక్రమం విజయవంతమైంది.

# విశాఖ నగర పరిశుభ్రతకు సహకరిద్దాం

### - స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జయప్రదం చేద్దాం - స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రథమ స్థానమే ధ్యేయంగా విశాఖ నగరాన్ని నిలుపుదాం : జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జయప్రదం చేస్తూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో విశాఖ నగరానికి ప్రథమ స్థానమే ధ్యేయంగావిశాఖ నగర పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి.రాము, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ కే.శివప్రసాద్ లతో కలిసి లాసెన్స్ బే కాలనీ బీచ్ పార్కులో స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన అనం తరం ఆదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ "జీరో లిట్టర్ గవర్నెన్స్" నేపథ్యంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఫిబ్రవరి నెలకు సూచించిందన్నారు. ఇకపై ప్రజలందరూ నాలుగు డస్ట్ బిన్లలో వ్యర్థాలను వేరు చేయాలని, తడి వ్యర్థాలకు గ్రీన్ డస్ట్ బిన్, పొడి వ్యర్థాలకు బ్లూ డస్ట్ బిన్, సానిటరీ వ్యర్థాలకు రెడ్ డస్ట్ బిన్, ప్రమాదకరమైన వ్యర్థాలకు బ్లాక్ డస్ట్ బిన్లుగా సూచిం చిందన్నారు. ఆ విధంగా ప్రజలందరూ వ్యర్థాలను నాలుగు డస్ట్ బిన్లలో వేరుచేసి జీవీఎంసీ వాహనాలకు నిత్యం అందించాలని, అలాగే ఇల్లు, పరిసరాలు పరిశుభ్రతతో తీర్చిదిద్దుకోవాలని, లిట్టర్ ఫ్రీ సిటీ, ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జయ ప్రదం చేస్తూ, వ్యర్థాలను రోడ్లపై, కాలువలలో, బహిరంగ ప్రదేశా లలో పడవేయకుండా నిత్యం జీవీఎంసీ వాహనానికి అందించా లని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025 –26 లో విశాఖ నగరాన్ని దేశంలోనే ప్రథమ స్థానములో నిలిపేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి.రాము మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ విశాఖ నగర పరిశుభ్రతకు, అభివృద్ధికి సహకరించాలన్నారు. వ్యర్థాలను నాలుగు డస్ట్ బిన్లలో వేరుచేసి జీవీఎంసీ వాహనాలకు అందించాలని, ప్రతి ఇంటిలో పరిశుభ్రతను పాటిస్తే పొరుగువారు కూడా అవగాహనతో అవలంబిస్తారన్నారు. విశాఖను స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. అనంతరం నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ రమణకుమార్ మాట్లాడుతూ ప్రజలు వ్యర్థాలను బహిరంగంగా పడవేయకుండా నాలుగు డస్ట్ బిన్‌లో వేరు చేసి జీవీఎంసీ వాహనాలకు అందించాలని, ఆ దిశగా విశాఖ నగరంలో గల పొదుపు సంఘాలు, ఆర్పీలు వారి వారి సమావేశాలలో ప్రజలకు అవగాహన పరుస్తూ నగర పరిశుభ్రతకు సహకరించాలన్నారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆదేశాల మేరకు "జీరో లిట్టర్ గవర్నెన్స్" నేపథ్యంగా జీవీఎంసీ విశాఖ నగరంలో నాలుగు చక్రాల గల వాహనాలు తప్పనిసరిగా వాహనాలలో డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని ఆ దిశగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నో బిన్ –నో ఫ్యూయల్ అనే ప్రచార కార్యక్రమాన్ని నేడు ప్రారంభించామన్నారు. ఆ దిశగా అన్ని పెట్రోల్ బంకులలో డస్ట్ బిన్ లేని వాహనాలకు ఇంధనాలను సరఫరా చేయరాదని సూచించడం జరిగింది అన్నారు. అనంతరం అందరూ కలిసి నో బిన్ – నో ఫ్యూయల్ పోస్టర్‌ను విడుదల చేసి, దోమల నియంత్రణపై, ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణపై ఏర్పాటు చేసిన అవగాహన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో లైసెన్స్ బే కాలనీ బీచ్ పార్క్ ప్రెసిడెంట్ దశరథ రామయ్య, డిపిఓ నాగార్జున, సహాయక వైద్యాధికారి బి.ప్రసాద్ రావు, డిడిహెచ్ ఇంచార్జ్ వాసుకి, సానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీనివాసు, స్వయం సహాయక సంఘ సభ్యులు, ఆర్పీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-వే బిల్లుతో వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని చూస్తున్న ఈ వే బిల్లు వల్ల బంగారు వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని నెల్లూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఆదివారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో కలిసి ఈ వే బిల్లు అంశంపై వినతి పత్రం అందజేశారు.

ఈ వే బిల్లు ప్రవేశపెడితే ప్రాక్టికల్‌గా పలు సమస్యలు వస్తాయని చెప్పారు. అధిక–విలువైన సరుకుల తరలింపులో భద్రతా సమస్యలు వస్తాయని చెప్పారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో ఈ–వే బిల్ పోర్టల్‌లో సున్నితమైన సరుకు వివరాలను బహిర్గతం చేయడం వలన అధిక–విలువైన వస్తువులు దోపిడీకి గురయ్యే వీలుందన్నారు. ఇది ప్రాణాలకు మరియు వాణిజ్యానికి ప్రమాదం కలిగిస్తుందని చెప్పారు. ఈ రంగం ఎక్కువగా చిన్న, అసంఘటిత మరియు తరచుగా చదువురాని ఉద్యోగ కార్మికులపై ఆధారపడి ఉంటుందనీ, వారు తరచుగా వస్తువుల తరలింపు కోసం ఇ–వే బిల్లులను రూపొందించడంలో గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొంటారన్నారు. బహుళ–మోడల్ రవాణా మార్గాల ద్వారా (రోడ్డు, రైలు, స్థానిక రవాణా) వస్తువుల రవాణా జరుగుతున్న నేపథ్యంలో సాంకేతిక మౌలిక సదుపాయాలు లేని సాంప్రదాయ క్యారియర్‌లకు ఇ–వే బిల్లు యొక్క నిజ–సమయ నవీకరణ అసాధ్యమన్నారు. కాబట్టి ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ వే బిల్లు అమలు ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎంపీ నీ కలిసిన వారిలో నెల్లూరు బులియన్ అండ్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శాంతి లాల్ జైన్, కార్యదర్శి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ సత్యం, ఆంజనేయులు, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వి.ఆర్. కళాశాల నాకు ఎంతో నేర్పింది

### - మన మధ్య బంధం ఎప్పుడు ఇలాగే కొనసాగాలి - మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మీ కుటుంబ సభ్యుడు ఎమ్మెల్యేగా ఉన్నాడనే విషయాన్ని మర్చిపోకండి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** 1983–1986 బ్యాచ్ వీఆర్ కళాశాల పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. వి.ఆర్ కళాశాల నేర్పిన రాజకీయ పాఠాలు, పోరాటాలే ఈరోజు జిల్లాలో ఉండే పెద్దపెద్ద రాజకీయ కుటుంబాలని ఎదిరించి నన్ను నిలబెట్టింది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. మళ్లీ ఈ జీవితానికి ఇంకో వి.ఆర్ కళాశాలలో చదువుకోవాలని కోరికగా ఉంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. మళ్లీ మనం పెట్టే ఆత్మీయ సమావేశానికి కుటుంబ సభ్యులతో రండి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

# జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో జోష్

### - అన్ని నియోజకవర్గాల్లో క్రియాశీలకంగా నాయకులు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి రాష్ట్ర నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా వారు ప్రస్తుత రాజకీయ అంశాలను చర్చించారు.. కాకాణికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# నెల్లూరులో డ్యూరో గార్డ్ షోరూమ్‌ను ప్రారంభించిన గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్థానిక గాంధీనగర్ రోడ్డు రేష్మ బిర్యాని సమీపంలో నూతనంగా డ్యూరో గార్డ్ స్టీల్ డోర్స్ షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. షోరూమ్ విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం డ్యూరో గార్డ్ నిర్వాహకులు డి.పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యున్నత షోరూం డ్యూరో గార్డ్ రెండో బ్రాంచ్‌ను నెల్లూరులో ఏర్పాటు చేశామన్నారు. తమ వద్ద సేఫ్టీతో పాటు అత్యంత నాణ్యమైన స్టీల్ డోర్స్, డబ్ల్యూపివిసి, యూ పివిసి డోర్లు, కిటికీలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అలాగే నచ్చిన డిజైన్లకు సంబంధించి ప్రత్యేకంగా తయారు చేసి ఇస్తామని తెలిపారు. తమ షో రూమ్‌ను సందర్శించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రారంభం సందర్భంగా 20 నుంచి 25 వరకు శాతం రాయితీ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ మైనార్టీ సెల్ టిడిపి అధ్యక్షుడు అస్లాం, జయరాం, దస్తగిరి, ఖదీర్, కే.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సాహిత్య సభల కాలం!

ఇటీవల వివిధ సాహితీ మహాసభలు జరిగిన, జరుగుతున్న సందర్భాలతో తెలుగు సాహిత్యం పులకరిస్తోంది. 'సమూహ' సెక్యులర్ రైటర్స్ ఫోరమ్ నిర్వహించిన యువజన సాహిత్యోత్సవం; వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వారు మహిళల ఆత్మకథలు, జీవిత చరిత్రలపై నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు; ఉస్మానియా యూనివర్సిటీ పెట్టిన తెలుగు సాహితీ మహాసభలు; పదిహేడేళ్ళ ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక నిర్వహించిన ద్రావిడ సమాజ సాహిత్యాలపై రెండు రోజుల సదస్సు; హైదరాబాద్ లిటరరీ ఫెస్ట్; ఛాయ లిటరరీ ఫెస్ట్; బహుజన రైటర్స్ ఫోరం పెట్టిన కొత్త తరం కవుల మిలన్; పదిహేనేళ్ల కవి సంగమం; ఎండ్లూరి సుధాకర్ సాహిత్యంపై సమాలోచన; నందిని సిధారెడ్డి సాహిత్యంపై అంతర్జాల సదస్సు; తెలంగాణ సాహితీ వారు చేసిన దశాబ్ది సాహిత్యోత్సవాలు; తెలంగాణ సాహిత్య అకాడెమీ, నిజాం కళాశాల నిర్వహించిన అంతర్జాతీయ భాషా దినోత్సవం... ఇలా తెలుగు సాహిత్యంలో ఎన్నో అంశాలపై మహాసభలు విరివిగా జరుగుతున్నాయి. పాత తరం నుంచి కొత్త తరం రచయితలందరూ ఎన్నో చర్చించాల్సిన విషయాలన్నీ ఎటువంటి భేషజాలు లేకుండా ప్రశ్నించడం, నచ్చనివి నచ్చనట్టు అభిప్రాయాలు వ్యక్తపరచడం ఎంతో అవసరం కూడా. ఉస్మానియా వారు ఆహ్వానించిన తెలుగు లిటరరీ కాంగ్రెస్ సభలో 'సాహిత్య పురస్కారాలు-యువత ఆలోచనలు'పై మాట్లాడమన్నప్పుడు నాకు తెలిసినంత వరకు ఉన్న నిజాలని, యువత ఉద్దేశాలని, రచయితగా ప్రయాణం ఆపకపోవడం కంటే పెద్ద పురస్కారాలు ఉండవని, పాఠకుల విమర్శలకంటే పెద్ద అవార్డులు ఉండవని నా అభిప్రాయం చెప్పాను. మా పానెల్‌లో ఉన్న మాతంగి మనోజ్, పరిశోధక విద్యార్థి కూడా కాస్త కఠినంగానే కొత్త తరం రాస్తున్న పుస్తకాలపై వ్యాఖ్యానించాడు. ఒకప్పుడు ఈ వాతావరణం ఇంత బహిర్గతంగా ఉండేదా లేక మర్యాదల ముసుగులో వేదికలు ప్రశంసించుకోడానికే పనికొచ్చేవా అన్న పరిశీలన కూడా జరుగుతోంది. బెంగుళూరులో ప్రతి ఏటా జరిగే బుక్ బ్రహ్మ ద్రావిడ భాషల సాహితీ ఉత్సవంలో ఇప్పటికే పలు తెలుగు రచయితలు, పాత్రికేయులు పాల్గొంటూ ఉన్నారు. 2024లో రచయిత్రులు జూపాక సుభద్ర, చల్లపల్లి స్వరూప రాణి, వినోదిని, నేను 'స్త్రీవాదం నుండి దళిత స్త్రీవాదం వైపు' అంశంపై మాట్లాడాం. ఈ నేపథ్యంలోనే బెంగుళూరులోని అలయన్స్ యూనివర్సిటీ వాళ్ళు 2022 నుంచి సాహిత్య సామాజిక అంశాలపై నిర్వహిస్తున్న ఉత్సవాల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. చరిత్ర నుంచి నేటి మీడియా వరకు అనేక అంశాలపై ఈ విశ్వవిద్యాలయం ప్రతి ఏటా ఒక జాతీయ వేదిక అవుతుంది. గత ఉత్సవాల్లో శశి థరూర్, రాజ్‌దీప్ సర్దేశాయ్, దేవ్‌దత్ పట్నాయక్, జావేద్ అక్తర్, ఉషా ఉతుప్, శ్రద్ధా జైన్, గీతాంజలి శ్రీ, అనిల్ కుంబ్లే, విక్రమ్ సంపత్ వంటి ప్రముఖ స్వరాలు ఉన్నాయి. కొనసాగింపులో సాహిత్యం, కళ, సంస్కృతి, ఆలోచనల కేంద్రంగా అలయన్స్ విశ్వవిద్యాలయం తన పాత్రను బలోపేతం చేస్తూ విద్యార్థులకు వివిధ విభాగాలలోని విశిష్ట ఆలోచనాపరులతో ప్రత్యక్ష కలయికను అందించడం అభినందనీయం. ఈ నెల 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగిన మూడు రోజుల మహాసభలలో నటి విద్యాబాలన్; నటి, నర్తకి శోభనలతో పాటు దేశవ్యాప్తంగా రచయితలు 'అలయన్స్ లిటరరీ ఫెస్టివల్ 2026'కు తరలి వచ్చారు. 'ఆమె కథ: నారీ శక్తి' అనే ఈ ఏడాది అంశంపై ఎన్నో దృక్కోణాలతో ఆ విశాలమైన క్యాంపస్ మేధో మధనంతో హోరెత్తింది. మేధో, సాంస్కృతిక, సాహితీ, శాస్త్రీయ, రాజకీయ, సృజనాత్మక కథనాలలో మహిళలను గుర్తించడం, చర్చించడం అనే ఇతివృత్తంతో ఈ మూడు రోజుల సభలు నడిచాయి. ఈ వేదిక సాహిత్యం, తత్వశాస్త్రం, పాలన, ప్రజావిధానం, మీడియా, వ్యవస్థాపక, క్రియాశీలత, కళ, నాయకత్వం, సామాజిక పరివర్తన శిల్పులుగా మహిళలను చూపింది. రెండవ రోజు నేను; తమిళ దళిత రచయిత్రి, ఉక్కు స్వరం సుకీర్త రాణి, ప్రముఖ కన్నడ రచయిత వివేక్ షాన్ బాగ్ ఒక ప్యానెల్‌లో ఉన్నాం. కేరళకు చెందిన ఆంగ్ల సాహిత్య పరిశోధకురాలు, అలయన్స్ యూనివర్సిటీ ఉపాధ్యాయురాలు భివితపసో మా సెషన్‌కు అధ్యక్షత వహించింది. రచనలో, అనువాదాలలో రచయితలు వెతుక్కునే గుర్తింపు, తమపైన జ్ఞాపకాలు, సమకాలీనతలపై మాట్లాడాం. రాసే క్రమంలో జెండర్, కులం, ప్రాంతం పోషించే పాత్రల గురించి స్వీయనుభవాలతో వివరించారు సుకీర్త. తన చిన్నతనంలో టీచర్స్ కుల వివక్షతో ఆమెను పెట్టిన మానసిక హింసను గురించి చెప్పారు. అందరికంటే ఎక్కువ మార్కులు వచ్చినా క్లాస్‌లో చివరి బెంచ్‌పై కూర్చోపెట్టడం, కులకారణ ద్వేషాన్ని చూపడం గురించి భావోద్వేగంగా మాట్లాడారు. చదువును కొనసాగిస్తూ ఇప్పుడు అదే స్కూల్‌లో టీచర్‌గా ఆమె పాఠాలు చెప్తున్నారు. తమిళ దళిత సాహిత్యంలో ఉన్న పురుషస్వామికమైన భాష గురించి ఎన్నో విషయాలు చెప్పారు సుకీర్త. నేరుగా రాసే భారతీయ ఆంగ్ల సాహిత్యం ఏదీ భారతీయ సాహిత్యం కాదనే వివేక్ షాన్ బాగ్ ఇప్పుడు బెంగుళూరులో 'hyphen' అనే అనువాద సాహిత్య సంస్థను స్థాపించి భారతీయ సాహిత్యాన్ని ఆంగ్లంలోకి అనువాదాలుగా తీసుకొస్తూ సాహితీ సేవ చేస్తున్నారు. 'హైఫన్' అనే పదం కవి, అనువాదకుడు, మేధావి ఎ.కె.రామానుజన్ నుండి ప్రేరణ పొందింది. రామానుజన్ ఒకప్పుడు తనను తాను ఇండో--అమెరికన్‌లో 'హైఫన్'గా అభివర్ణించుకున్నాడు. దాన్నే తన సంస్థకి పేరు పెట్టాడు వివేక్. సాహిత్యం అంటే భాష. రచయితలకి ఉండే ఏకైక ఆస్తి, ఆయుధం భాషే అంటారు వివేక్. అలాంటిది ఇక్కడి ప్రాంతీయ భాషల సాహిత్యం నేరుగా ఆంగ్లంలో రాయడాన్ని తాను అంగీకరించనని అంటారు.

# సంకల్ప కళా గ్రామంలో విజయవంతంగా ముగిసిన కార్యశాల

**- నేవీ ఫ్లీట్ రివ్యూ ప్రతినిధులతో మూడవ రోజు - పర్యావరణ హితంగా జీవించుదాం అన్న ప్రతినిధులు - 50 దేశాల నావికాదళ ప్రతినిధులను ఆకట్టుకున్న సంకల్ప**






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** భారతీయ నౌక దళం విశాఖపట్నం నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫ్లీట్రివ్యూలో భాగంగా మూడవరోజు పెందుర్తి మండలం పినగాడి గ్రామానికి చేరువలో సంకల్ప కళ గ్రామంలో సహజరంగుల అద్దకం మీద కార్యశాల ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి దేశ వ్యాప్తంగా ఉన్న పలువురు నావికాదళ అధికారుల కుటుంబీకులు పాల్గొన్నారు. నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ ఈస్ట్రన్ రీజియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సంకల్ప కళా గ్రామంలో తయారవుతున్న వివిధ చేతి వృత్తులను పరిశీలించారు. సహజ రంగులతో తయారయ్యే చేనేత వస్త్రాలు, ప్రకృతి ఆధారంగా తయారు చేస్తున్న లక్క బొమ్మలు, పురాతన పద్ధతిలో ఆరోగ్యకరంగా ఎద్దు, కట్టె గానుగతో తయారు చేస్తున్న నూనెలును పరిశీలించారు. అలాగే సంకల్ప కళా గ్రామంలో సహజంగా పురాతన పద్ధతిలో పండించి తయారు చేస్తున్న పప్పు ధాన్యాలను విసరడం, దంచడం వంటి పనులను వారు కూడా ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అలాగే వాటితో దించి, విసిరి ఆనందించారు. అనంతరం ఈ ప్రతినిధుల బృందం సహజ రంగులతో టై అండ్ డై వర్క్ షాప్‌లో పాల్గొని వివిధ రకాల ఆకృతుల్లో దుస్తులను నేయడం, రంగులు అద్దడం, వస్త్రాలు కుట్టడం చూసి తెలుసుకున్నారు. అనంతరం ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతో తయారు చేసిన ఆహార పదార్థాలను ఆరగించారు. ఈ కార్యక్రమంలో నావికాదళ అధికారుల సతీమణులు, పిల్లలు పాల్గొన్నారు. సంకల్ప కళా గ్రామం తరపున జమీల్యా ఆకుల కార్యక్రమాలను సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల వర్మ, జర్నలిస్ట్ నాయకుడు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, తులసి నేచురల్స్ అధినేత తూర్పాటి సత్యనారాయణ, జనరేషన్ యువ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు ఆయన సతీమణి పార్వతి, సిబ్బంది అలుపెరుగకుండా పూర్తి స్థాయిలో కృషి చేశారు.

# మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులకు సీపీ అభినందనలు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మాధవధారలో శనివారం జరిగిన మురళి మాధవ విద్యాలయం వార్షికోత్సవంలో విశాఖ సీపీ శంకబ్రత బాగ్చి పాల్గొన్నారు. ఇందులో భాగంగా మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున అసోసి యేషన్ అధ్యక్షులు సనపల ప్రసన్న కుమార్‌ను సీపీ శంకబ్రత బాగ్చి, 50వ వార్డ్ కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ అభినందించి శాలువాతో సత్కరించారు. సమాజంలో జరుగుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పత్రికలు ద్వారా ప్రజలకు చైతన్య పరచడంలో పత్రికలు కీలక పాత్ర పోసిస్తున్నాయన్నారు. స్థానిక జర్నలిస్టుల కోసం వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ఆపద సమయంలో సంక్షేమానికి అసోసియేషన్ తరుపున సహాయం అందిస్తున్నట్టు సీపీ తెలుసుకొని సనపల ప్రసన్న కుమార్‌ను కొనియాడారు. స్కూల్ తరుపున చేస్తున్న అన్ని కార్యక్రమాలను మాధవధార జర్నలిస్టులు



ఎప్పటికప్పుడు ప్రచురణ చేసి అవగాహనా కల్పి స్తున్నారని మురళి మాధవ విద్యాలయం కరెస్పాండంట్ మురళి ధర్ కొనియాడారు.

# విశాఖలో ప్రముఖ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహణ






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం నగరంలోని కొబ్బరి తోట పార్క్ వద్ద నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ ఇన్సూరెన్స్ వారి సహకా రంతో ప్రత్యేక మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ లోవరాజు, డాక్టర్ భాగ్యరాజు, చర్మవ్యాధుల నిపుణులు, స్త్రీల ఆరోగ్య సంబం ధిత వైద్య నిపుణులు, ఎంఎంయూ వైద్యులు డాక్టర్ పూజ పాల్గొని ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. డాక్టర్ లోవరాజు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, కంటి పరీక్షలు, చూపు సమస్యలపై సూచనలు ఇచ్చారు. డాక్టర్ పూజ మహిళల ఆరోగ్య సమస్యలు, రక్తహీనత, గర్భధారణ సంబంధిత జాగ్రత్తలు మరియు సాధారణ ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, మొత్తం 216 మంది పేషెంట్లకు నాలుగు రకాల ఆరోగ్య సేవలు అందించడం జరిగింది. ల్యాబ్ పరీక్షలు, మహిళ లకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. నేచర్ డైరెక్టర్ ఎస్.వికాస్ "విశాఖపట్నం అర్బన్ పరిధిలోని 20 కాలనీలలో ప్రజలకు దగ్గరగా నిరంతరం ఆరోగ్య సేవలు అందించేందుకు నేచర్ సంస్థ ఎస్బిఐ ఫౌండేషన్ మరియు ఎస్బిఐ జనరల్ ఇన్సూరె న్స్ సహకారంతో ఆరోగ్య కార్య క్రమాలు చేపడుతోంది. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, స్పెషలైజ్డ్ హెల్త్ క్యాంప్స్, వివిధ రకాల వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు ఈ 20 కాలనీలలో నిర్వహి స్తున్నాం. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ మాకు ఎంతో ఆనం దాన్ని కలిగిస్తోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు మెంబర్ నీలం రాజు, నేచర్ ఎంఎంయూ సిబ్బంది ఫార్మసిస్ట్ మౌనిక, ల్యాబ్ టెక్నీషియన్ పార్వతి, స్టాఫ్ నర్స్ కరుణ కుమారి, ఆపరేటర్ వాసు, కోఆర్డినేటర్లు బంగారు బాబు, రామకృష్ణ ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

**- విశాఖ జిల్లా జనసేన సీనియర్ నాయకులు రాజు గౌడ్ యాత పిలుపు**




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ నగర జనసేన అధ్యక్షుడు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశానుసారం సేనా సిద్ధంకండి విశాఖ జిల్లా జనసేన సీనియర్ నాయకులు రాజు గౌడ్ యాత పిలుపు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సత్సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 26వ తేదీ నుండి నిర్వహించనున్న సభ్యత్వం నుండి నాయకత్వం దిశగా నడిపించేలా జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షి తులై, సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరూ "ఉద్యమి" సరికొత్త రాజకీయ వ్యవస్థలో భాగస్వామ్యం అయ్యేందుకు ఇప్పుడే మీ స్థానిక సాధక్ (క్రియా వాలంటీర్)ను సంప్రదించి "ఉద్యమి" సభ్యత్వం నమోదు చేసుకోండి అని విశాఖ జిల్లా జనసేన సీనియర్ నాయకులు రాజు గౌడ్ యాత అన్నారు.

# నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- రహదారులు భవనాల శాఖ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణబాబు - అమలాపురం టు రావులపాలెం నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి ముందడుగు**



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అమలాపురం నుండి రావులపాలెం వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి 216 ఇ 27 మీటర్ల (90 అడుగులు) వెడల్పుతో నిర్మాణానికి వీలుగా ప్రతిపాదనలు రూపొందించాలని రహదారులు భవనాల శాఖ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఎంపీ హరీష్ బాలయోగి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, జాతీయ రహదారుల ఇంజనీర్లు, రెవెన్యూ ఉన్నతాధికారులతో రహదారి ప్రతిపాదనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లా వాసుల చిరకాల వాంఛగా ఉన్న ఈ జాతీయ రహదారి నాలుగు లైన్లుగా నిర్మించాలన్న అభ్యర్థన మేరకు 27 మీటర్ల వెడల్పుకు అనువుగా ప్రతిపాదనలు రూపకల్పన చేసి సమర్పించాలని ఆదేశించారు. 27 మీటర్ల వెడల్పుగాను భూసేకరణలో ప్రస్తుతం ఉన్న భవనాల తొలగింపు, నష్టపరిహారాలు విషయాలపై కూడా సర్వే అనంతరం పూర్తిస్థాయి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. స్థానిక శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కోనసీమ జిల్లాకు చిన్నపాటి రోడ్డు మార్గాలు తప్ప రైలు మార్గాలు వంటి సౌకర్యాలు లేవని, కోన సీమను బాహ్య ప్రపంచంతో అనుసంధానం చేసే దిశగా నాలుగు లైన్ల రహదారి అత్యంత అవ సరమని ముఖ్య కార్యదర్శికి సూచించారు. కోనసీమ ప్రాంతం సర్క్యూట్ టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజం వంటి పర్యాటక రంగానికి అనువుగా ఉందని అదేవిధంగా కొబ్బరి ఆదారిత పరిశ్రమలు, ఆక్వా రంగానికి ప్రసిద్ధిగాంచిందన్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయం, విజయవాడ వంటి ప్రాంతాలకు తక్కువ కాలవ్యవధిలో చేరుకునేందుకు ఈ నాలుగు లైన్ల రహదారి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ కోనసీమ వాసులకు నాలుగు లైన్ల రోడ్డు మార్గం ఎంతో అవసరమని అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం రోడ్డు మార్గం వెంబడి ఆస్తులు కలిగిన యాజమాన్యాలు పూర్తిగా సహకారం అం దించాలని కోరారు. నష్టపరిహారాలను గరిష్టంగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కోనసీమ ప్రాంత అవసరాలే ప్రాధా న్యతగా ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందిస్తూ నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి చేయూ తనివ్వాలన్నారు. సమావేశం అనంతరం జాతీయ రహదారి 216 ఇని ముఖ్య కార్యదర్శి, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్, ఆర్డీఓ కె మాధవి, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జాతీయ రహదారులు రీజనల్ ఆఫీసర్ జి.హరికృష్ణ, జాతీయ రహదారులు కార్యనిర్వహక ఇంజనీర్ విశాఖపట్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకీ ఆలోచనలో లాజిక్ కనిపిస్తుందిగా!



టాలీవుడ్‌లో రీమేక్‌ల ట్రెండ్‌ను ఒకప్పుడు సేఫ్ జోన్‌గా భావించేవారు. హిట్ అయిన సినిమా కథను తీసుకుని దాన్ని ఇక్కడి నటీనటులతో తెరకెక్కిస్తే మినిమమ్ గ్యారెంటీ అనే నమ్మకముండేది. కానీ గత రెండు మూడేళ్లుగా ఆ ఈక్వేషన్ మారిపోయింది. ఈ నేపథ్యంలోనే విక్టరీ వెంకటేష్ గతంలో తీసుకున్న తన నిర్ణయాన్ని మార్చుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే దృశ్యం సిరీస్ నుంచి రెండు సినిమాలు రాగా, ఆ రెండు సినిమాలూ మంచి సక్సెస్ ను అందుకున్నాయి. ఈ రెండు సినిమాలనీ తెలుగులో వెంకటేష్ తోనే రీమేక్ చేశారు. ఇప్పుడు మలయాళంలో దృశ్యం 3 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను కూడా తెలుగులో వెంకీతోనే చేయాలనే ప్లాన్స్ ఉన్నప్పటికీ, వెంకీ దానిపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. మలయాళ వెర్షన్ థియేటర్లలో రిలీజైన కొన్నాళ్లకే ఓటీటీలో అందుబాటులోకి రానుండటంతో, అదే కథను మళ్లీ థియేటర్లలో చూడ్డానికి ఆడియన్స్ ఇంట్రెస్ట్ చూపించకపోవచ్చని ఆయన భావిస్తున్నారు. ఇటీవల కాలంలో రీమేక్ సినిమాల పరిస్థితిని చూస్తే వెంకీ ఆలోచనలో లాజిక్ ఉందనిపిస్తుంది. భీమ్లా నాయక్ లాంటి కొన్ని రీమేక్స్ స్టార్‌డమ్ వల్ల మంచి ఓపెనింగ్స్‌ను సాధించినా, గాడ్ ఫాదర్‌లాంటి సినిమాలు మిక్స్డ్ టాక్‌తో సరాసరి ఫలితాలకే పరిమితమైన సంగతి తెలిసిందే. పైగా ఓటీటీలో ఆల్రెడీ చూసిన కథను మళ్లీ థియేటర్‌కు వెళ్లి చూడాలనే ఇంట్రెస్ట్ ఆడియన్స్‌లో కూడా తగ్గిపోయింది. మరోవైపు వెంకీ కెరీర్‌ను చూసుకుంటే, ఆయన రీమేక్‌లు చేసినా అందులో కూడా బాగానే సక్సెస్‌లు అందుకున్నారు. అయినప్పటికీ వెంకీ ప్రస్తుతమున్న ట్రెండ్‌కు తగ్గట్టుగా మార్పులు చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్టు అనిపిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్‌తో మంచి ఫామ్‌లో ఉన్న వెంకీ, ప్రస్తుతం సేఫ్ గేమ్‌కంటే ఫ్రెష్ కంటెంట్ అయితేనే బెటర్ అని, దాని వైపే మొగ్గు చూపుతున్నట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం చేస్తున్న వెంకీ, అనిల్ రావిపూడితో తన తర్వాతి సినిమా కోసం చర్చలు జరుపుతున్నారని, సంక్రాంతి సీజన్‌ను టార్గెట్ చేస్తూ ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌తో రావాలనే ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. రీమేక్ కథతో రిస్క్ చేయడం కంటే, తన ఇమేజ్‌కు తగ్గ ఎంటర్టైనర్‌తో రావడమే బెటర్ అని వెంకీ ఆలోచిస్తున్నారని తెలుస్తోంది.

# అందుకే పుట్టానేమో అనిపిస్తుంది



అలియా భట్ మొదటి సారి బ్రిటీష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్ స్టేజ్‌పై అడుగుపెట్టి స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచారు. ఫిబ్రవరి 22న లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో జరిగిన ఈ అంతర్జాతీయ వేడుకలో ఆమె బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ది ఇంగ్లిష్ లాంగ్వేజ్ విభాగానికి ప్రెజెంటర్‌గా వ్యవహరించారు. ముంబై నుంచి నేరుగా లండన్‌కు చేరుకున్న అలియా, 30ల్లో జెట్ ల్యాగ్ మరింతగా ప్రభావం చూపుతుందని సరదాగా చెప్పినప్పటికీ, రెడ్ కార్పెట్‌పై మాత్రం అలసటకు ఎలాంటి ఆనవాళ్లను కనిపించనీయలేదు. కస్టమ్ గుచ్చి గౌన్‌లో అలియా ఓల్డ్ హాలీవుడ్ గ్లామర్‌ను గుర్తు చేశారు. హాలీవుడ్ లెజెండ్ మార్లిన్ మన్రో ధరించిన సిల్వర్ గౌన్ నుంచి ఇన్‌స్పైర్ అయిన ఈ లుక్‌కు స్పెషల్‌గా షీర్‌లింగ్ ర్యాప్ జతచేసినట్టు తెలిపారు. ట్యూల్ ఫ్యాబ్రిక్‌పై సిల్వర్ సీక్విన్స్, మైక్రోబీడ్స్‌తో రూపొందించిన హాల్టర్ నెక్ డ్రెస్ అలియాకు సినిమాటిక్ గ్లోని అందించగా, ప్రెజెంటర్‌గా గ్లామరస్ ఉండాలి, కానీ అతి కాకూడదు. లుక్ ఎలిగెంట్‌గా, లైట్‌గా ఉండాలని అనుకున్నట్టు ఆమె పేర్కొన్నారు. గుచ్చీ తొలి భారతీయ గ్లోబల్ అంబాసిడర్‌గా క్రియేటివ్ ప్రాసెస్‌లో భాగమవడం తనకు గర్వకారణమని అలియా ఈ సందర్భంగా వెల్లడించారు. గతేడాది కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ క్లోజింగ్ ఈవెంట్‌లో గుచ్చీ హిస్టరీలో తొలి బెస్పోక్ లెహెంగా ధరించడం కూడా ఆమె స్టైల్ స్టేట్‌మెంట్‌గా నిలిచింది. 2012లో రిలీజైన స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ మూవీతో బాలీవుడ్‌లో కెరీర్ ను స్టార్ట్ చేసిన అలియా, దశాబ్దానికి పైగా స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా తన సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే సినిమాల్లోకి రావాలనేది తన కల అని, సినిమాల్లో నటించడానికే పుట్టానేమో అనిపిస్తుందని, కెమెరా ముందు నిలబడిన ప్రతిసారీ తనకు కొత్త ఉత్సాహం వస్తుందని, ఈ ఇండస్ట్రీలో భాగమవడం ఒక వరమని చెప్పారు. సినిమా అనుభవానికి భాష అడ్డంకి కాదని చెప్పిన అలియా, ఎమోషన్సే కథను ముందుకు నడిపిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పర్సనల్ లైఫ్‌పై కూడా అలియా స్పందించి మాట్లాడారు.

# సర్దార్ 2 సాహసానికి మాళవిక సవాల్



ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మోహనన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన మాళవిక మోహనన్, తక్కువ టైమ్‌లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమలో ప్రారంభమైన ఆమె ప్రయాణం, తమిళం, తెలుగు భాషల్లో విస్తరించి ఇప్పుడు పాన్ సౌత్ స్థాయికి చేరుకుంది. గ్లామర్ రోల్స్‌కే పరిమితం కాకుండా, సవాళ్లతో కూడిన పాత్రలను ఎంచుకోవడంలో ఆమె చూపిస్తున్న ధైర్యం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ప్రస్తుతం మాళవిక నటిస్తున్న సర్దార్2లో తన పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని సమాచారం. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో ఆమెకు కొన్ని కూల్, ఛాలెంజింగ్ సీన్స్ ఉన్నాయని స్వయంగా మాళవికనే వెల్లడించారు. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్‌లు ప్రేక్షకుల నరాలు కదిలేలా ఉంటాయని, వాటి కోసం ఎంతో శ్రమించాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. సాధారణంగా హీరోలకే పరిమితమయ్యే హై ఆక్టేన్ సీన్స్‌లో తాను భాగమవడం తనకు కొత్త అనుభవమని చెప్పారు. యాక్షన్ సీన్స్ కోసం స్పెషల్ ట్రైనింగ్ సర్దార్2 మూవీలో తన క్యారెక్టర్ గత సినిమాలకంటే భిన్నంగా ఉండబోతుందని మాళవిక స్పష్టం చేశారు. ఈమూవీలో శారీ రకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా సిద్ధమవాల్సిన సీన్స్ ఉన్నాయని, యాక్షన్ సీక్వెన్స్‌ల కోసం స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నట్లు ఆమె తెలిపారు. భారీ సెటప్‌ల మధ్య, టెక్నికల్‌గా కఠినమైన సీన్స్‌లో నటించడం తనకొక పెద్ద సవాలుగా అనిపించిందని.. అయినప్పటికీ ఆ కష్టానికి ఫలితం తెరపై కనిపిస్తుందని నమ్మకంగా చెబుతున్నారు మాళవిక. గ్లామర్‌కు మాత్రమే పరిమితమవకుండా ఎక్స్‌పెరిమెంటల్ క్యారెక్టర్లు చేయడమంటే తనకు ఇష్టమని, ప్రయోగాత్మక పాత్రలు చేసి ఆడియన్స్‌ను ఆకట్టుకోవడమే తన టార్గెట్ అని ఆమె చెప్తున్నారు. మాళవిక చెప్తున్న దాన్ని బట్టి చూస్తుంటే సర్దార్2 లో తన పాత్ర ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే అవకాశమున్నట్టు తెలుస్తోంది. కార్తీ హీరోగా తెరకెక్కుతున్న సర్దార్2కు పి.ఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తుండగా, 2022లో వచ్చిన సక్సెస్‌ఫుల్ మూవీ సర్దార్ కు సీక్వెల్‌గా ఇది తెరకెక్కుతుంది. ప్రస్తుతం విజయ్ సేతుపతితో పాకెట్ నావెల్ మూవీతో పాటూ పలు సినిమాలతో బిజీగా ఉన్న మాళవిక దృష్టి ప్రస్తుతం సర్దార్2 పైనే ఉందని తెలుస్తోంది. తానెంతో కష్టపడి చేసిన యాక్షన్ సీన్స్‌ను ఆడియన్స్ ఎలా స్వీకరిస్తారో అని తెలుసుకోవడానికి మాళవిక చాలా ఎగ్జైటింగ్‌గా ఎదురు చూస్తున్నట్టు చెప్పారు.

# చిరు ఫ్యాన్స్ కోరిక శ్రీకాంత్ ఓదెల తీరుస్తాడా?



చిరు నుంచి రజనీ స్థాయి మాస్ మసాలా సినిమాని చాలా కాలంగా అభిమానులు ఆశిస్తున్నారు. రజనీ సినిమా అంటే కనిపించే వైబ్, బ్యాగ్రౌండ్ స్కోర్ .. ఆ హడావిడీ వేరుగా ఉంటుంది. మరి మన మెగాస్టార్ నుంచి అలాంటి సినిమా ఇంత వరకు ఎందుకు రావడం లేదు?. డైరెక్టర్లు పూనుకోవడం లేదా? లేక అలాంటి సినిమా చేయాలనే ఆలోచన మన వాళ్లలో ఎవరికీ రావడం లేదా? అనే చర్చ గత కొంత కాలంగా జరుగుతోంది. దీనికి యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరదించి సర్‌ప్రైజ్ చేయబోతున్నాడా? అంటే ఆవుననే సమాధానం వినిపిస్తోంది. వరుస ఫ్లాపుల తరువాత మెగాస్టార్ చిరంజీవి హిట్ మెషీన్ అనిల్ రావిపూడి డైరెక్ట్ చేసిన ఫ్యామిలీ యాక్షన్ కామెడీ డ్రామా మన శంకరవర ప్రసాద్ గారు.

ఈ సంక్రాంతి బరిలో నిలిచిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుని మెగా స్టార్‌కు బ్లాక్ బస్టర్ హిట్‌ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారీ వసూళ్లని రాబట్టింది. చిరు సినిమాల్లో అత్యధిక వసూళ్లని రాబట్టిన సినిమాగా నిలిచి వరుస ఫ్లాపుల్లో ఉన్న చిరుకు కొత్త జోష్‌ని అందించింది. ఈ సినిమా అందించిన సక్సెస్ ఉత్సాహంతో ఉన్న మెగాస్టార్ త్వరలో విశ్వంభర మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. మల్లిడి వశిష్ట డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ గ్రాఫిక్స్ ప్రధానంగా సాగే ఫాంటసీ యాక్షన్ డ్రామా. యువీ క్రియేషన్స్ అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీ గ్రాఫిక్స్ కారణంగా ఆలస్యం అవుతూ వస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన రిలీజ్ డేట్‌ని మేకర్స్ ప్రకటించనున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత చిరు క్రేజీ ప్రాజెక్ట్‌ని చేయనున్న విషయం తెలిసిందే. నేచురల్ స్టార్ నానితో ది ప్యారడైజ్‌ని తెరకెక్కిస్తున్న యంగ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ఈ మూవీని రూపొందించనున్నాడు. నేచురల్ స్టార్ నాని, సుధాకర్ చెరుకూరి సంయుక్తంగా ఈ భారీ మూవీని నిర్మించనున్నారు.

ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్ గురించి ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. శ్రీకాంత్ ఓదెల మార్కు బ్లడ్ షేడ్‌తో సాగే ఈ సినిమాలో చిరు క్యారెక్టర్ నెవర్ బిఫోర్ అనే స్థాయిలో ఉం టుందని, రస్టిక్ అండ్ ఇంటెన్స్, వయోలెంట్ గా ఉంటుందని ఇన్ సైడ్ టాక్. అంతే కాకుండా 1970 నేపథ్యంలో సాగే కథగా దీన్ని శ్రీకాంత్ ఓదెల తెరపైకి తీసుకురానున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. చిరు నుంచి ఓ పవర్ ఫుల్ మాస్ యాక్షన్ డ్రామాని ప్రేక్షకులు, అభిమానులు చాలా కాలంగా ఆశిస్తున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం







**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయంప్రతి పత్తిలో రోటరీ క్లబ్ మరియు తెలుగు విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కే జాన్ మిల్టన్ అధ్యక్షత వహించారు. అధ్యక్ష ఉపన్యాసంలో ఆయన భాష ప్రవాహం లాంటిదని, ఎవరికివారు తమ తమ మాతృభాషలను పరిరక్షించుకోవాలి అన్నారు. భాష మాత్రమే మానవుని ఇతర జీవుల నుంచి వేరు చేస్తుందని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన పూర్వ ప్రధానాచార్యులు సిద్ధులు మాస్టారు మాట్లాడుతూ చైనా దేశం నేడు ప్రపంచ అగ్రగామి దేశంగా ఎదగడానికి ప్రధాన కారణం చైనీస్ భాష పట్ల వారికి ఉన్న నిబద్ధతని తెలియజేశారు. మరొక పూర్వ ప్రధాన ఆచార్యులు భద్రయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో మాతృభాషతోపాటు అన్య భాషలో నేర్చుకోవలసినటువంటి ఆవశ్యకతను తెలియజేశారు. చివరిగా కళాశాల సి పి డి సి సెక్రెటరీ రోటరీ క్లబ్ అధ్యక్షులు అయినటువంటి బుసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడు మాట్లాడుతూ గిరిజన భాషలను గిరిజనులు మాట్లాడి వారి భాషలను ఆ భాషలోని యాసను సంరక్షించుకోవాలని చెప్పారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ కపిల భారతి, తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎన్.సుబ్బరాజు అకాడమిక్ కోఆర్డినేటర్ హిమజ, పరీక్షల నియంత్రణ అధికారి శ్రీనివాసరావు చరిత్ర విభాగాధిపతి కిరణ్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతం కళాశాలలో ఘనంగా ముగిసిన "వి.ఎల్.ఎస్.ఐ", "ఎలక్ట్రానిక్స్‌లో కృత్రిమ మేధస్సు" యొక్క పాత్రపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగలోని సీతం కళాశాలలో నిర్వహించిన "వి.ఎల్.ఎస్.ఐ మరియు ఎలక్ట్రానిక్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ) పాత్ర"పై వారం రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 21, 2026న ఘనంగా ముగిసింది. ఈ వారం పాటు నిర్వహించిన శిక్షణలో వి.ఎల్.ఎస్.ఐ బేసిక్స్, చిప్ డిజైన్ దశలు, అలాగే ఎలక్ట్రానిక్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క విస్తృత ఉపయోగాలు వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏ.పి.ఎస్.ఎస్.డి.సి) నుండి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.శివ నాగరాజు అప్లికేషన్ స్పెసిఫిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (ఎ.ఎస్.ఐ.సి) మరియు ఫీల్డ్ ప్రోగ్రామ్‌అబుల్ గేట్ ఎరే (ఎఫ్.పి.జి.ఎ) కాన్సెప్ట్స్ గురించి వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏ.పి.ఎస్.ఎస్.డి.సి) నుండి మరో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ ఎ.జయగోపినాథ్ మరియు ఎస్.ప్రవీణ్ ఎలక్ట్రానిక్స్‌లో ఏ.ఐ యొక్క పాత్ర, భవిష్యత్ అవకాశాలు మరియు పరిశ్రమ అవసరాలపై వివరంగా చర్చించారు. అలాగే ప్రోగ్రామింగ్ నైపుణ్యం పెంపు, సమస్య పరిష్కార సామర్థ్యం, పరిశోధన దృక్పథం, పరిశ్రమకు సిద్ధమైన నైపుణ్యాలు అభివృద్ధి గురించి వివరించారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు ఆటోమేటెడ్ లెర్నింగ్, వర్చువల్ టీచింగ్ అసిస్టెంట్లు మరియు స్మార్ట్ క్లాస్‌రూమ్స్‌లాంటి ఏ.ఐ అప్లికేషన్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫార్ములు, స్మార్ట్ ట్యూటరింగ్ సిస్టమ్స్ మరియు చాట్‌బాట్స్ ద్వారా కస్టమర్ సేవలు లాంటి ఏ.ఐ అప్లికేషన్స్ గురించి వివరించారు. ఈసీఈ విభాగాధిపతి డా.టి.డి.వి.ఎ.నాయుడు సర్క్యూట్ లోపాల ముందస్తు గుర్తింపు, సెన్సార్ డేటా విశ్లేషణ, లేఅవుట్ ఆప్టిమైజేషన్, ఫాల్ట్ విశ్లేషణ మరియు ఐ.ఒ.టి పరికరాల్లో డేటా ప్రాసెసింగ్‌లాంటి ఏ.ఐ అప్లికేషన్స్ గురించి విద్యార్థులకు తెలియచేసారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ముగ్గురు శిక్షకులను ఘనంగా సత్కరించి, వారి సేవలను ప్రశంసిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వారం రోజుల శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, వారిలో వ్యవస్థాపక దృక్పథాన్ని అభివృద్ధి చేసి, భవిష్యత్తు అవకాశాల వైపు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చింది.

# ఆర్థిక స్వాతంత్ర్యంతోనే మహిళల వృద్ధి

## - ఉజ్వల భవిష్యత్తుకు వ్యక్తిగత అవగాహన అవసరం : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ఆర్థిక స్వాతంత్ర్యంతోనే మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఒకరిపై ఆధారపడకుండా తమకు తాము సంపాదించిన డబ్బులతో అవసరాలను తీర్చుకోవడమే ఆర్థిక స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు. ఎవరిపై ఆధారపడనప్పుడే అనుకున్నవి సాధించగలరని, విజ్ఞానంతో పాటు సంపాదించుకునేందుకే చదువు అని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోధించారు. డిగ్రీ సాధించేలోగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఉద్యోగంలో చేరి, సంపాదనను ఆర్జించాలని, అంతవరకూ వివాహం చేసుకోరాదని హితవు పలికారు. శనివారం పాచిపెంట మండలం పి.కోనవలసలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో వ్యక్తిగత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థినులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తుకు వ్యక్తిగత అవగాహన అవసరమని అన్నారు. నిత్యం వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు. ఒకవేళ ఎవరైనా అనారోగ్యంతో లేదా అపరిశుభ్రంగా ఉంటే వారికి సున్నితంగా సంకేతాల ద్వారా తెలియజేసి సరిదిద్దాలని సూచించారు. చదువుతో పాటు శారీరక శ్రమ, నృత్యం వంటి కళల్లో కూడా విద్యార్థినులు చురుగ్గా పాల్గొనాలని, అప్పుడే మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. 16 ఏళ్ల వయసులో ఎల్లప్పుడూ ఉత్సాహంగా, చురుగ్గా కనిపించాలని, నిస్తేజంగా ఉండరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని అన్నారు. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజంలో ఎలా మెలగాలి, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడుల నివారణకు ఉద్దేశించిన పోక్సో చట్టంపై విద్యార్థులకు ఉపాధ్యాయులతో వివరించారు. మహిళలపై జరుగుతున్న వేధింపులను అరికట్టడానికి అందుబాటులో ఉన్న పోలీసు సేవలు, భద్రతా యాప్‌లను వినియోగించుకోవాలని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, పిల్లలకు అండగా నిలిచే 'వన్ స్టాప్ సెంటర్' సేవలు, 'మిషన్ వాత్సల్య' పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం : రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విక్రమ్ పూల

## - తోరణాలైన తెలుగు అక్షరాలు...సందడి చేసిన అమ్మ భాషలో పదాలు - ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు అంతర్జాతీయ మాతృభాషా పురస్కార ప్రదానం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో నిర్వహించిన అంత ర్జాతీయ మాతృభాషా దినోత్సవం పండుగ వాతావరణంలో జరిగింది. తెలుగు అక్షరాలు తోరణాలయ్యాయి.. అమ్మభాషలో పదాలు మనసుల్లో సందడి చేశాయి.. అచ్చులు.. హల్లులు పోటీ పడుతూ తల్లి భాష వైభవాన్ని కళ్లముందు కదలాడించాయి.అక్షరం అలరించింది... పదం పులకరించింది.. అమృత తుల్యమైన భాషణలు, ఆకట్టుకునే ప్రసంగాలతో అడు గడుగునా తెలుగుదనం ఉట్టిపడింది. సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విక్రమ్ పూల మాట్లాడుతూ ఒక ప్రపంచాన్ని సృష్టించే బలం తెలుగు భాషకు ఉందని, భాష మనతో పాటు మన మనసులో, ఆత్మలో ఉంటుందని, మాతృభాష వాడుకలో ఉన్నంత కాలం మనకు గౌరవం, మర్యాద, గుర్తింపు లభిస్తాయని, అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం లభిస్తాయని అన్నారు. సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ 'అమ్మ' ఒడిలోను చదువుల తల్లి బడిలోను, బతుకు మడిలోను, సంస్కారపు గుడిలోను, తెలుగు నుడి మన శ్వాస కావాలని తల్లి ఒడిలోనే పిల్లలకు భాషపై ఇష్టాన్ని పెంచాలని 'భాష, వారసత్వం, సంస్కృతితోనే మన సంబంధాలు బలోపేతం అవుతాయని అన్నారు. కార్యక్రమాన్ని ముతవల్లి, ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్, డాక్టర్ ఖలీల్ బాబు కుమారుడు మహమ్మద్ అహమ్మదుల్లా షరీఫ్ జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. గీతాంజలి పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినుల దేశభక్తి, మాతృభాష పరిరక్షణ కోసం చేసిన కార్యక్రమం, ప్రముఖ రంగస్థల కళాకారుడు మండా రమేష్ ప్రదర్శించిన దుర్యోధన ఏకపాత్రాభినయం, ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్యకు చెందిన గాయనీ గాయకులు ఉమామహేశ్వరి, కూర్మారావులు ఆలపించిన సినీగీతాలు, శైలజ కుమారి ఆలపించిన దేశభక్తి గీతాలు, సమైక్య భారతి కార్యదర్శి ధవళ సర్వేశ్వరరావు ఆలపించిన పద్యాలు అందరినీ అలరించాయి. విక్రమసింహపురి విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య రొక్కం సుదర్శనరావు, ఆంధ్ర విశ్వకళాపరిషత్ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య పి.ప్రేమానందం, సమైక్య భారతి సమన్వయకర్త పి.కన్నయ్య, ఎంవి సత్యనారాయణలు తెలుగు భాష గొప్పదనాన్ని, మాతృభాష విశిష్టతను వివరించారు.కార్యక్రమంలో భాగంగా మాతృభాష పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఆదిత్యా మహిళా డిగ్రీ కళాశాలకు రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విక్రమ్ పూల అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ పురస్కారాన్ని సమితి అధ్యక్షులు గురుప్రసాద్‌తో కలసి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ ఎ శ్రీనివాసరావు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉత్తరాంధ్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి, సమితి కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ, సలహాదారులు ముళ్లపూడి సుభద్రాదేవి, దాసరి పద్మ, పాఠశాల డైరక్టర్ రాజేష్, ప్రధాన ఉపాధ్యాయురాలు మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : జడ్పిటిసి గార తౌడు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని జడ్పిటిసి గార తౌడు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిసరాలను చీపుర్లు చేతబట్టి శుభ్రం చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో రోగాలు బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తన పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కళ్యాణి, వెలుగు ఏపీఎం నారాయణరావు, ఉప సర్పంచ్ కర్రీ రామనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బగ్గాములో అగ్నిప్రమాదం - కాలి బూడిదైన గడ్డి వాము



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం మండలంలో గల కొత్త బగ్గాము గ్రామంలో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో దాన చంద్రరావు కళ్ళశీలో గల గడ్డివాము అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో సుమారు 20 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానిక ఫైర్ ఆఫీసర్ ఎం.ఎస్.వి రవి ప్రసాద్ తెలిపారు. కాల్చిన సిగరెట్టు అజాగ్రత్తగా పారేయడం వల్లే ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాద ఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపు చేయడంతో ప్రమాద తీవ్రతను తగ్గించగలిగారు. స్థానికులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.

# ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరామర్శ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ వేదగిరి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం పొట్టేపాలెంలోని శ్రీనివాసులు రెడ్డి ఇంటికి వెళ్లిన ఎంపీ.. టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి ఇందుపూరు అత్యుచ్ రెడ్డి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. శ్రీనివాసులు రెడ్డి మృతి తీరని లోటని, అలాంటి వ్యక్తిని కోల్పోవటం వ్యక్తిగతంగా బాధాకరమన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శ్రీనివాసులు రెడ్డి చేసిన శ్రమ ఎనలేనిదని అన్నారు. ఎప్పుడు ఎలాంటి అవసరం ఉన్నా.. తాము అండగా ఉంటామని చెప్పారు. శ్రీనివాసులు రెడ్డి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, గుడి హరి రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన-2027'పై ఫిబ్రవరి 27 నుండి శిక్షణ తరగతులు : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** భారత జనగణన (సెన్సస్) – 2027 నిర్వహణకు సంబంధించి మొదటి దశపై జిల్లా, మండల స్థాయి అధికారులకు, సాంకేతిక సిబ్బందికి ఫిబ్రవరి 27వ తేదీ నుండి మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన నిర్వహణకు మే, 2026 నెల నుండి చేపట్టనున్న మొదటి దశ ఇంటి జాబితా వివరాలు నమోదు (హెచ్. ఎల్. ఒ) చేయుటకు జిల్లా, మండల స్థాయి అధికారులకు, సాంకేతిక సిబ్బందికి జాతీయ స్థాయి శిక్షకులచే శిక్షణ అందించుటకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 27వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు మూడు రోజులపాటు ఎంవిజిఆర్ కాలేజీలో శిక్షణ అందించుటకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ చేయుటకు ప్రతి బ్లాకులో 800 మంది జనాభాలోపు ఉండేలా మ్యాపింగ్ చేయాలన్నారు. ఎనిమిది వందలకు మించి జనాభా ఉన్న రెవెన్యూ గ్రామాలను, విడదీసి రెండవ బ్లాకులు ఏర్పాటు చేయాలని తెలిపారు. లే అవుట్ మ్యాపింగ్‌లో ఎటువంటి పొరపాటులకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఇ.మురళి, సి.పి.ఒ. పి. బాలాజీ, పరిపాలనాధికారి దేవ్ ప్రసాద్, డి– సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్‌లో ప్రతిపక్ష వైసీపీకి పాతర

## - 50 వేల విజయమే లక్ష్యంగా కోటంరెడ్డి సోదరుల అడుగులు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి, కోవూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు నింపుకొని అధికార పక్షానికి దీటుగా పోటీ ఇస్తుంటే నెల్లూరు రూరల్‌లో మాత్రం ప్రతిపక్షం పూర్తిగా చేతులెత్తేసింది..2029 ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుంచి కోటం రెడ్డి సోదరులు 50వేల మెజారిటీ పైగా గెలుపొందాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు.. ఓవైపు వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు... మరోవైపు టిడిపిలోకి నిత్యం చేరికలు... నిరంతరం జనంలో మమేకమవడం కోటంరెడ్డి సోదరుల బలం... అందుకే ఎవరికి సాధ్యం కానీ హ్యాట్రిక్ విజయం వారి సొంతమైంది... నాలుగవసారి ఇదే నియోజకవర్గంలో భారీ స్థాయిలో గెలుపొందాలన్న లక్ష్యంతో వారి అడుగులు పడుతున్నాయి.



# దేశవాళీ పెరటి కోళ్ళ పెంపకంతో గిరిజన ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి : ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** గిరిజన ప్రాంతాల్లోని పేద కుటుంబాల ఆర్థిక పరిపుష్టి మరియు పౌష్టికాహార భద్రతే ధ్యేయంగా హెఫర్ ఇంటర్నేషనల్ సహకారంతో దేశవాళీ పెరటి కోళ్ళ పెంపకం ప్రాజెక్టును వేగవంతం చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఛాంబరులో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, హెఫర్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సాలూరు, పాచిపెంట, మండలాల్లో ఈ ప్రాజెక్టును పైలట్ ప్రాతిపదికన అమలు చేయనున్నట్లు చెప్పారు. గిరిజన మహిళా సంఘాలకు, స్వయం సహాయక బృందాలకు దేశవాళీ కోళ్ళ యూనిట్లను పంపిణీ చేసి, వారి ఆదాయ వనరులను పెంచడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. హెఫర్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కోళ్ళ పెంపకంలో ఆధునిక మెళకువలు, వ్యాధి నిరోధక టీకాలు మరియు మార్కెటింగ్ సౌకర్యాలపై శిక్షణ ఇవ్వనున్నారని చెప్పారు. ఐటీడీఏ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక మరియు



పర్యవేక్షణ బాధ్యతలు చేపడతాయని, గిరిజన ప్రాంతాల్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఇచ్చే దేశవాళీ కోళ్ళ పెంపకం మహిళల జీవన ప్రమాణాలను మారుస్తుందన్నారు. పౌష్టికాహార లోపాన్ని నివారించడంతో పాటు, స్థానిక మార్కెట్లలో దేశవాళీ కోళ్లకు ఉన్న డిమాండ్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ మురళీధర్, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డా.ఎస్.మన్మధరావు, హెఫర్ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ మేనేజర్లు మరియు ఇతర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధ పడుతున్న పేదలకు ఆర్థిక భరోసా : పంతం నానాజీ


## - సీఎం సహాయ నిధి ద్వారా 12 మంది లబ్ధిదారులకు రూ.7.72 లక్షల చెక్‌ల పంపిణీ





**కరప, (రాజధాని వార్తలు):** అనారోగ్యంతో బాధ పడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.7,72,651 విలువైన చెక్‌లను ఎమ్మెల్యే పంతం నానాజీ తన కార్యాలయంలో 12 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరప గ్రామానికి చెందిన అడపా సత్యనారాయణకు రూ. 40,541, కొరిపల్లె గ్రామానికి చెందిన అప్పడా సూరినారాయణకు రూ.1,09,014, ఉప్పలంక గ్రామానికి చెందిన పరదాడి శీనుకు రూ.72,254, గొర్రిపూడి గ్రామానికి చెందిన ఇమ్మిడి వెంకటలక్ష్మికి రూ.65,918, వినుకొండకు చెందిన వీరలక్ష్మికి రూ.62,200 చొప్పున చెక్‌లు అందజేశారు. మిగి లిన లబ్ధిదారులకు కూడా వారి అవసరాల మేరకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ సీఎం ఆర్ఎఫ్ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఆశీర్వాదంలా మారిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని కేసులకు కూడా కూటమి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్‌ల పంపిణీలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు 303 దరఖాస్తులు సీఎంఓ కార్యాలయానికి పంపగా, అందులో 208 మందికి సుమారు రూ.2 కోట్ల ఆర్థిక సహాయం మంజూరైందని, మిగిలిన 95 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని వెల్లడించారు. అనారోగ్యంతో బాధపడే కుటుంబాలకు సకాలంలో సహాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాళ్ళ వీర వెంకట సత్యనారాయణ (పండు), శిరంగు శ్రీనివాస్, నల్లే ప్రసన్న, కరెడ్ల గోవింద్, నల్లం శ్రీరాములు, సోదే ముసలయ్య, పాంద్రంకి రాజు, పేపకాయల అంజి, కోనేటి రామకృష్ణ, గౌతమ్, అనుకూల రాంబాబు, అన్నవరం, జోకా అప్పలరాజు (తాతాజీ), రెడ్డి వీర వెంకటసత్యనారాయణ, గండి వెంకటేశ్వరరావు, సంఘాడి శ్రీను, రెడ్డి లోవరాజు, గీశాల శ్రీను పాల్గొన్నారు.

# ఘనంగా నెల్లూరులో డ్యూరో గార్డ్ షోరూమ్ ప్రారంభం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్థానిక గాంధీ నగర్ రోడ్డు రేష్మ బిర్యాని సమీపంలో నూతనంగా డ్యూరో గార్డ్ స్టీల్ డోర్స్ షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. షోరూమ్ విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం డ్యూరో గార్డ్ నిర్వాహకులు డి.పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యున్నత షోరూం డ్యూరో గార్డ్ రెండో బ్రాంచ్‌ను నెల్లూరులో ఏర్పాటు చేశామన్నారు. తమ వద్ద సేఫ్టీతో పాటు అత్యంత నాణ్యమైన స్టీల్ డోర్స్, డబ్ల్యూ పివిసి, యూపివిసి డోర్లు, కిటికీలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అలాగే నచ్చిన డిజైన్లకు సంబంధించి ప్రత్యేకంగా తయారు చేసి ఇస్తామని తెలిపారు. తమ షో రూమ్‌ను సందర్శించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రారంభం సందర్భంగా 20 నుంచి 25 వరకు శాతం రాయితీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మైనార్టీ సెల్ టిడిపి అధ్యక్షుడు అస్లాం, జయరాం, దస్తగిరి, ఖదీర్, కే.సుబ్రమణ్యం పాల్గొన్నారు.



# మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్‌లను పరామర్శించిన మాజీ ఎంపీ అనురాధ





**అమలాపురం, (రాజధాని వార్తలు):** అక్రమ కేసులో అరెస్టై, జైలు నుండి విడుదలైన మాజీ మంత్రి అంబటి రాంబాబు, జోగి రమేష్‌లను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం (జోన్ 2) వర్కింగ్ ప్రెసిడెంట్, అమలాపురం మాజీ ఎంపీ చింత అనురాధ శనివారం పరామర్శించారు.
గుంటూరులోని రాంబాబు నివా సంలో కలిసి పరామర్శించారు. అలాగే ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేష్‌ను పరామర్శించి ఆయన ఇంటిపై టిడిపి శ్రేణులు చేసిన దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. అనురాధ వెంట వైయస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జున్నూరి రామారావు, సత్యం కాపు, అంబికా శ్రీను, వల్లభ రెడ్డి రాంబాబు తదితరులు ఉన్నారు.

# రెడ్ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఉయ్యాలవాడకు ఘన నివాళి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారతదేశ తొలి తరం స్వాతంత్ర్య సమర యోధుడు, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వర్గీయ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి కార్యక్రమం రెడ్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని హోటల్ సబారి గ్రాండ్ ఇన్‌లో ఆదివారం నిర్వహించారు. రెడ్ల ఐక్య వేదిక నాయకులు, సభ్యులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట సన్నివేశాలను, జీవిత చరిత్రను ఏవీ వీడియో ద్వారా ప్రదర్శించారు. అలాగే రెడ్డి స్వాతంత్ర్య సమరయోధులను కూడా ఈ సందర్భంగా స్మరించుకున్నారు. నూతనంగా శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారిని రెడ్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బార్ అసోసియేషన్ నాయకులు అయ్యపరెడ్డి, హోటల్ సబారి గ్రాండ్ అధినేత కోమిట్ల సత్యనారాయణ రెడ్డిలను సత్కరించారు.



వారు మాట్లాడుతూ రెడ్ల ఐక్య వేదిక చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ల ఐక్యవేదిక అధ్యక్షులు నిర్మల నరసింహారెడ్డి, ప్రధానకార్యదర్శి బీవీ రెడ్డి, వేదిక నాయకులు హైటెక్ ఫార్మా రమణా రెడ్డి, కాటంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, వెంథోటి ధనుంజయ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ద్వారం వేణుగోపాల్ రెడ్డి, మహిళా కమిటీ సభ్యులు చండీ రాణి రెడ్డి, సుజాత రెడ్డి, సుజనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "మన్ కీ బాత్" ఒక జీవన తరంగం

**కాజులూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుతో "మన్ కీ బాత్" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కాజులూరు మం డల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి "మన్ కీ బాత్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెల నాలుగో ఆదివారం నిర్వ హించే మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా సంభాషిస్తూ, విద్యార్థుల్లో జ్ఞానవృద్ధి కలిగించే అంశాలను పంచుకుంటున్నారు. ఈ ప్రసంగం డిడి సప్తగిరి ద్వారా తెలుగులో ప్రసారమవుతుందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా ప్రదర్శించి, లింక్‌ను డౌన్‌లోడ్ చేసి ప్రతి తరగతి గదిలో స్క్రీన్లపై చూపించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులకు విజ్ఞాన బాండాగారం అందించే ప్రయత్నం



చేయాలని సూచించారు. మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్విజ్ నిర్వహిస్తున్నామని, ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొనేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. విజేతలకు ప్రధాన మంత్రి మోడీ నుండి అభినందన కార్డులు అందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లిపాలెం గ్రామ బిజెపి నాయకులు కే.శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్ కోటి నాగేశ్వర రావు, దేవు పట్టాభి, పుణ్యమంతుల నరేంద్రతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS
- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాధ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL
- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE
- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855


### NGO's
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS
- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES
- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699



# విఐటీ-ఏపి విశ్వవిద్యాలయంలో ఘనంగా జరుగుతున్న వార్షిక క్రీడా, సాంస్కృతిక ఉత్సవం విటోపియా 2026







**అమరావతి, (రాజధాని వార్తలు):** గత రెండురోజులుగా జరుగుతున్న వార్షిక క్రీడా మరియు సాంస్కృతిక ఉత్సవం విటోపియా 2026 మూడవ రోజుకు చేరుకుంది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీ పడుతున్న విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ది. 22 ఫిబ్రవరి 2026 నాడు సాయంత్రం జరిగిన ప్రో-షోలో మోహన భోగరాజు, అబ్దుల్ వాహబ్ బ్యాండ్, డి జె నోటోరియస్ సంగీత విభావరీలు అందరిని అలరించాయి. ది. 23 ఫిబ్రవరి 2026 సాయంత్రం నాడు జరిగే ప్రో-షోలో దర్శన్ రావల్, మక్కా బ్యాండ్, తేరి మీకో బ్యాండ్లు అందరిని అలరించనున్నాయి. ఈ కార్యక్రమంలో విఐటి-ఏపి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ I/c డా॥ పి. అరుల్మోళివర్మన్, రిజిస్ట్రార్ డా ॥ జగదీష్ చంద్ర ముదిగంటి, డా॥ ఎస్. గోపికృష్ణన్ (విటోపియా కన్వీనర్), డా॥ ఖాదీర్ పాషా (స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్), డా॥ రామ




చంద్ర రావు (ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్) విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ఆహ్వానితులు, అతిథులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బివిసి కళాశాలలో ఉత్సాహభరితంగా యువగళ - 2కె26

## - సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు, సంగీత విభావరితో అలరించిన యువగళ

**అల్లవరం, (రాజధాని వార్తలు):** ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతిష్టా త్మకంగా రెండు రోజులుగా నిర్వహించిన యువగళ- 2కె26 ఉత్సవాల ఘనంగా ముగిసాయి. జాతీయ స్థాయిలో అనేకమంది విద్యార్థిని విద్యా ర్థులు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ విశేష ప్రతిభను కనబరిచారు. నృత్య, సంగీత, పాటల ప్రదర్శనలతో పాటు ఖోఖో, కబడ్డీ, టేబుల్ టెన్నిస్ వంటి ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ మ్యూజిక్ కంపోజర్ మరియు సింగర్ అనుదీప్ దేవ్, సాహితీ గాలిదేవరలతో సంగీత విభావరి ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కేరింతల నడుమ అత్యంత కోలాహలంగా నిర్వహించారు. మిరిమిట్లు గెలిపే విద్యుత్ కాంతులు ఉత్సాహాన్ని రేకెత్తించే సౌండ్ సిస్టంతో కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద సింగర్ అనుదీప్ దేవ్, సాహితి గాలిదేవర ఆలపిస్తున్న గానాలకు యువతి యువకులు కేరింతలతో సందడి చేశారు. ప్రముఖ సినీ హీరో సంగీత్ శోభన్ ఈ కార్యక్రమానికి విశిష్ట




అతిథిగా విచ్చేసి సభాసదులను తన హావభావాలతో రంజింపజేశారు. పోటీ ల్లోని విజేతలకు ప్రైజులు, ప్రశంస పత్రాలు అందజేశారు. కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ బోనం కనకయ్య, చైర్‌పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ, విద్యార్థులను నిర్వాహకులను అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఏ ప్రవీణ్, కార్యనిర్వహణాధికారి ఏవిఆర్‌వై ప్రసాద్ వివిధ విభాగాధిప తులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్నికలు లేనివేళ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తవెల్లంటి గ్రామంలో 2 కోట్ల 17 లక్షల రూపాయలతో 3 ఫేజ్ 24 గంటల కరెంటు ను మరియు పాతవెల్లంటి గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. 3 ఫేజ్ 24 గంటల కరెంటు ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది.

రాష్ట్రంలోనే 3 ఫేజ్ 24 గంటల కరెంటు పనులను పూర్తి చేసిన మొట్టమొదటి నియోజకవర్గం నెల్లూరు రూరల్ నియోజకవర్గం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. గ్రామాల్లో తగాదాలు పెట్టుకోకండి. గ్రామాల్లో ప్రశాంత వాతా వరణంలో ఉండండి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, నెల్లూరు ఏ.ఎం.సి. చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, కొత్త వెల్లంటి గ్రామ సర్పంచ్ తురిమెర్ల లక్ష్మమ్మ, పాత వెల్లంటి గ్రామ సర్పంచ్ పాదర్తి రాధా, ఎంపీటీసీ దేవసేనమ్మ, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు బెలుమ్ శ్రీనివాసులు రెడ్డి, పాత వెల్లంటి నీటి సంఘం అధ్యక్షుడు కుండా మురళి రెడ్డి, గుండ్ల పాలెం పి.ఎ.సి.ఎస్. సొసైటీ మెంబర్ సురేష్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కోట శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు జంపాల వెంకటరమణా రెడ్డి, ఆదిత్య రెడ్డి, కైపు కృష్ణారెడ్డి, పరంధామిరెడ్డి, మారం కృష్ణారెడ్డి, కట్టా ధర్మయ్య, కట్టా శ్రీధర్, ఆమవరపు వెంకటేశ్వర్లు, రామారావు, పలగాని శివ కుమార్ రెడ్డి, నవీన్, కాలయ్య, పుల్లారెడ్డి, పవన్, నారపరెడ్డి, కంటాభత్తిన అశోక్ రెడ్డి, పేరం కృష్ణారెడ్డి, కైపు నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, రఘురామయ్య, రాజగోపాల్, చలంచర్ల వెంకటేశ్వర్లు, కోట జనార్దన్ రెడ్డి, రాపూరు రత్నం, గుడి మహేష్, రామాంజనేయులు, గుడి సురేంద్ర, గుడి శ్రీనివాసులు, గుడి ప్రభాకర్ వన్నం వెంకటే శ్వర్లు, ఆదిశేషయ్య, పాదర్తి నరసయ్య, పాదర్తి చిన్న మస్తానయ్య, రాపూరు అంజయ్య, పరంధామయ్య, పెంచల నారాయణ, పి. అశోక్, సిపిఎం నాయకులు చెంచయ్య, జనార్ధన్, సుబ్రహ్మణ్యం, నారాయణ, రామచంద్రయ్య, మస్తానయ్య, పెద్ద పెంచలయ్య, పాదర్తి మస్తానయ్య, చిరంజీవి, మధు తదితరులు పాల్గొన్నారు.

# కరపలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర అవగాహన ర్యాలీ

**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రం కరప స్థానిక పంచాయతీ పరిధిలో శుక్రవారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృత స్థాయిలో అవగాహన ర్యాలీ చేపట్టారు. తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి నిర్వహించడం, ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌ను నిషేధించడం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "చెత్త రహిత - పరిశుభ్ర పాలన" అనే నినాదంతో పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేసి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కరప హై స్కూల్ సెంటర్లో దుర్గాదేవి ఆలయం వద్ద మానవహారంగా ఏర్పడి పరిశుభ్రతకు తమ మద్దతును ప్రకటించారు. గ్రామ పరిశుభ్రతను కాపాడేందుకు ప్రజలు చైతన్యంతో ముందుకు రావాలన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan